f t i /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
బుధవారం
12-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 187
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాఢ మాసం, బుధవారం, తిథి : దశమి సా.05.59 వరకు, నక్షత్రం: భరణి, సా :07.43 వరకు, వర్జ్యం: ఉ.08.18-09.58 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.55-12.47 వరకు, రాహుకాలం: మ.12.21-01.59 వరకు



పదవీకాలం పొడిగింపు..

## చట్టవిరుద్ధం

కేంద్రానికి సుప్రీం స్పష్టీకరణ 5

# 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే..



చట్టం అమలుపై సమగ్ర పర్యవేక్షణకు ఆదేశం

6 నెలలకొకసారి కలెక్టర్లు రిపోర్టు పంపాలి..

సమగ్ర పర్యవేక్షణ ద్వారా మరింత సమర్థవంతంగా అమలు

ఆ ప్రాంతంలోని ప్రజల మద్దతు చాలా అవసరం

పరిశ్రమల పట్ల ఎలాంటి వ్యతిరేకత ఉండకూడదు

కంపెనీలు ఏవైనా సరే.. రైతుల నుంచి పంటల ఉత్పత్తులు కొనుగోలు చేసినప్పుడు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం జగన్

**అమరావతి, జూలై 11 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధ్యక్షతన క్యాంపు కార్యాలయంలో స్టేట్ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం జరిగింది. పలు ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది ఎస్ఐపీబీ.. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు.. రాష్ట్రంలో పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే చెందాలని స్పష్టం చేశారు.. దీనిని కలెక్టర్లు సమగ్రంగా పర్యవేక్షించాలన్నారు.. ఇప్పటికే ఇది అమల్లో ఉంది. సమగ్ర పర్యవేక్షణ ద్వారా మరింత సమర్థవంతంగా అమలు అవుతుంది.. ఇది సరిగ్గా అమలవుతుందా? లేదా? అన్నదానిపై సమీక్ష చేసి క్రమం తప్పకుండా ప్రతి 6 నెలలకు ఒకసారి కలెక్టర్లు నివేదికలు పంపాలన్నారు.. ప్రైవేట్ సహా అన్నిరకాల పరిశ్రమల్లో కూడా 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలి.. పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కాలంటూ రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసింది, ఈ చట్టాన్ని తప్పకుండా అమలు చేయాలని ..మిగతా 2లో



పంచాయతీ ఎన్నికల్లో

## తృణమూల్ విజయం

14,000 స్థానాల్లో గెలుపు..

రెండో స్థానంలో బీజేపీ

కోల్కతా, జూలై 11 : గత నెల కాలంగా పశ్చిమ బెంగాల్లో పంచాయతీ ఎన్నికల్లో తీవ్ర హింస నెలకొంది. అధికార తృణమూల్ కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీల మధ్య తీవ్ర పోటీ మధ్య ఈ ఎన్నికలు జరిగాయి. అయితే తాజాగా మంగళవారం ప్రకటించిన ఎన్నికల ఫలితాల్లో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) హవా కొనసాగింది. ప్రత్యర్థిగా ఉన్న బీజేపీ కొన్ని స్థానాలకు మాత్రమే పరిమితమైంది. మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ కలిగిన పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మొత్తం 36,229 సీట్లు ఉన్నాయి. వీటిలో అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) 14, 767 సీట్లను గెలుచుకుంది. బీజేపీ 3,344 సీట్లతో రెండో స్థానంలో ఉంది. చాలా చోట్ల టీఎంసీ ఆధిక్యతను కొనసాగిస్తోంది. ఇంకా ఓట్ల లెక్కింపు జరుగుతోంది. గతంలో అధికారంలో ..మిగతా 5లో



## వరుణ బీభత్సం

హిమాచల్లో కొనసాగుతున్న వర్షాలు

రాష్ట్రవ్యాప్తంగా 30 మంది మృత్యువాత

వరదలకు కొట్టుకుపోయిన వాహనాలు

విరిగిపడుతున్న కొండచరియలు

3వేల కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా

**సిమ్లా, జూలై 11 :** ఉత్తరాదిరాష్ట్రాల్లో వరుణుడు బీభత్సం సృష్టిస్తున్నాడు. ఢిల్లీ సహా హర్యానా, హిమాచల్ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్లో కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్ భారీ వర్షాలకు అతలాకుతలమైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుంభవృష్టికి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వానల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ రాష్ట్ర రాజధాని సిమ్లాలో అత్యధికంగా 11 మంది మరణించారు. మృతి చెందిన 30 మందిలో ఇప్పటి వరకు 29 మందిని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు భారీ వర్షం కారణంగా సంభవించిన వరదలకు సుమారు రూ.3,000 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ..మిగతా 5లో



## 17, 18 తేదీల్లో విపక్ష పార్టీల భేటీ

బెంగళూరు సమావేశానికి ఖర్గే ఆహ్వానం

బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న ప్రతిపక్ష పార్టీలు

వివరాలు.. 5లో

# అధికారంలోకి రాగానే రైతులను ఆదుకుంటాం

పెంచిన పన్నులు తగ్గిస్తాం

ఏటా ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేస్తాం

ప్రజల్లో భయం పోగొట్టేందుకే యువగళం పాదయాత్ర

నెల్లూరు జిల్లా కొత్తపల్లిలో ప్రజలతో లోకేశ్ రచ్చబండ



**నెల్లూరు, జూలై 11 (మనం న్యూస్):** టిడిపి అధికారంలోకి రాగానే.. సీఎం జగన్మోహన్ రెడ్డి పెంచిన పన్నులన్నీ తగ్గిస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. నెల్లూరు జిల్లా కొత్తపల్లి గ్రామస్తులతో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కావలి ప్రజలు చూపించిన ప్రేమ ఎప్పటికీ మరవలేను. 150వ రోజు, 2వేల కిలోమీటర్లు మైలురాయిని కూడా కావలిలోనే పూర్తి చేసుకున్నాను. ఇకపోతే 153 రోజుల్లో 2000 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేయడం ఆనందంగా ఉందని టీడీపీ యువనేత నారా లోకేశ్ అన్నారు. మంగళవారం ఉదయం జిల్లాలోని సిరిపురం క్యాంపు సైటు నుంచి లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రారంభమైంది. పాదయాత్రలో భాగంగా కొత్తపల్లి బ్రహ్మంగారి ఆలయంలో గ్రామస్థులతో రచ్చబండ కార్యక్రమంలో యువనేత పాల్గొన్నారు. అన్న క్యాంటీన్, చంద్రన్న బీమా, విదేశీ విద్య లాంటి అనేక సంక్షేమ పథకాలను టిడిపి అమలు చేసింది. జగన్ పాలనలో ప్రజలు భయంతో జీవిస్తున్నారు. భయం పోవాలనే ఉద్దేశంతోనే యువగళం పాదయాత్ర మొదలు పెట్టాను. ప్రతి ఏడాది నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పెండింగ్ పోస్టులు ..మిగతా 2లో

# వాలంటీర్ల వ్యవస్థ లేకుంటే దేశం ఆగిపోదు

ఉపాధి హామీ కూలీల కంటే తక్కువగా వాలంటీర్ల వేతనాలు

సమాంతర వ్యవస్థతో చేటు తప్ప ఉపయోగం లేదు

జగన్ అంటే కోపం లేదు.. ప్రభుత్వ విధానాలపైనే నాకు ద్వేషం

మరోమారు ఘాటు వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్



**ఏలూరు, జూలై 11 (మనం న్యూస్):** వలంటీర్లపై జనసేనాని చేసిన వ్యాఖ్యలు ఏపీ వ్యాప్తంగా దుమారం రేపుతుండగా.. మరోసారి వలంటీర్లపై సంచలన వ్యాఖ్యలు చేశారు. వలంటీర్ల వ్యవస్థ లేకపోతే దేశం ఆగిపోదని.. నిత్యావసర వస్తువుల వ్యవస్థ ఆగిపోదని తేల్చి చెప్పారు. వలంటీర్లు చేసే ప్రతీ తప్పుడు పని సమాజం మీద ప్రభావం చూపుతుందని తెలిపారు. దేశంలో సమాంతర వ్యవస్థలు ఎక్కువయ్యాయని.. ఈ సమాంతర వ్యవస్థ నడుం విరగ్గొడదామని పవన్కల్యాణ్ పిలుపునిచ్చారు. జగన్ అంటే కోపం లేదు.. ప్రభుత్వ విధానాలపైనే నాకు ద్వేషం ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఏలూరు నియోజకవర్గ నేతలు, ..మిగతా 2లో



## జగన్ సర్కార్కు చుక్కెదురు

అమరావతిపై విచారణ డిసెంబర్కు వాయిదా

అత్యవసర విచారణకు ధర్మాసనం నిరాకరణ

ప్రతివాదులందరికీ నోటీసులు పంపాలని సూచన

వివరాలు.. 5లో

# రేపు బెజవాడకు పురంధేశ్వరి

అదేరోజు అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ

భారీగా స్వాగత ఏర్పాట్లు చేస్తున్న బిజెపి



**అమరావతి, జూలై 11 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలిగా పురందేశ్వరి ఈ నెల 13న గురువారం బాధ్యతలు తీసుకోనున్నారు. ఈ సందర్భంగా విజయవాడ వస్తున్న ఆమెకు ఘనస్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయి. భారీ ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. నూతన అధ్యక్షురాలికి బాధ్యతలను అప్పగించే ఏర్పాట్లను మాజీ అధ్యక్షుడు, జాతీయ ..మిగతా 2లో

## త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్..



విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడి 2

## నాలుగో తరగతి విద్యార్థి దారుణహత్య

అర్ధరాత్రి హత్య చేసి బయటపడేసిన దుండగులు

దుండగుల కోసం గాలిస్తున్న పోలీసులు

బాలుడి చేతిలో ఓ లేఖ లభ్యం

అందరూ వెళ్లిపోవాలని లేకపోతే అందరికీ ఇదే గతి పడుతుందని లేఖలో బెదిరింపు 2




## ఘోర రోడ్డు ప్రమాదం

సాగర్ కాల్వలోకి దూసుకెళ్లిన పెళ్లి బస్సు

ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం

12 మంది గాయాలు

ఘటనపై సీఎం జగన్, చంద్రబాబుల దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి: సీఎం జగన్

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జగన్ ఆదేశం

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

వివరాలు.. 2లో

### మంచిమాట

నీటితో స్నానం చేసినవాడు బట్టలు మాత్రమే మారుస్తాడు.
చెమటతో స్నానం చేసినవాడు చరిత్రనే మారుస్తాడు.

శుభోదయం

# 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే..

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ఈ చట్టం అమలు అనేది అత్యంత ముఖ్యమైనది అన్నారు సీఎం జగన్.. స్థానికులకు 75శాతం ఉద్యోగాలు ఇచ్చే క్రమంలోనే పరిశ్రమలకు అన్నిరకాలుగా తోడుగా నిలుస్తున్నాం.. భూములు ఇతర వనరులు సమకూరుస్తున్నాం.. స్థానికంగా ఆయా పరిశ్రమల పట్ల ఎలాంటి వ్యతిరేకత ఉండకూడదనే ఇది చేస్తున్నాం. ఒక పరిశ్రమ ఏర్పాటు, అది సమర్థవంతంగా నడవాలంటే ఆ ప్రాంతంలోని ప్రజల మద్దతు చాలా అవసరం అన్నారు. స్థానిక ప్రజల మద్దతుతోనే ఇది సాధ్యం. అందుకనే ఈ ప్రభుత్వం రాగానే చట్టం తీసుకు వచ్చాం. ఇప్పటికే ఏర్పాటై ఉన్న, నిర్మాణంలో ఉన్న, రాబోతున్న పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలి. సరిపడా మానవవనరులు రాష్ట్రంలో ఉన్నాయి, నైపుణ్యాభివృద్ధికి కొదవలేదని స్పష్టం చేశారు. కంపెనీలు ఏవైనా సరే.. రైతులనుంచి పంటల ఉత్పత్తులు కొనుగోలు చేసినప్పుడు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిందే.. ఈమేరకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు సీఎం జగన్. పరిశ్రమలకు శుద్ధిచేసిన, డీ శాలినేషన్ నీటినే వినియోగించుకునేలా చూడాలన్న ఆదేశాలు జారీ చేశారు.. జనాభా పెరుగుతున్న కొద్దీ తాగునీటికీ, వ్యవసాయానికీ మంచి నీటికొరత రాకుండా చూడాలంటే డీశాలినేషన్ లాంటి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా లభ్యమయ్యే నీటిని పరిశ్రమలకు ఇవ్వడంపై తగిన చర్యలు తీసుకోవాలన్న ఆయన.. ఇజ్రాయిల్ తరహ విధానాలతో ముందుకు సాగాలన్నారు. వైఎస్ఆర్ జిల్లా వేంపల్లె మండలం అశోక్ నగర్, మరియు బక్కన్నవారి పల్లె వద్ద 1500 మెగావాట్ల హైడ్రో స్టోరేజీ పవర్ ప్రాజెక్టుకు ఆమోదం లభించింది.. ఈ ప్రాజెక్టును జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ పెట్టనుంది.. డిసెంబర్ 2024లో పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోనున్నారు. 3314.93 మిలియన్ యూనిట్లు కరెంటు ఏడాదికి ఉత్పత్తి లక్ష్యంగా ఉంది.. దాదాపు 1500 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ అనుబంధ సంస్థ క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు.. 225 మెగావాట్ల సోలార్, 150 మెగావాట్ల విండ్ పవర్ ఉత్పత్తి చేయగల సామర్థ్యం దీని సొంతం.. రూ.2450 కోట్ల పెట్టుబడితో అక్టోబరు 2023లో పనులు ప్రారంభం కానున్నాయి.. చివరి దశ 2025 అక్టోబరు నాటికి పూర్తిచేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారు. 375 మందికి ఉద్యోగావకాశాలు రానుండగా.. నంద్యాల జిల్లా కోటపాడులో సోలార్, అనంతపురం జిల్లా బోయల ఉప్పలూరు, నంద్యాల మరియు వైఎస్ఆర్ జిల్లాలో ప్రాజెక్టులు నిర్మించనున్నారు. విశాఖ జిల్లా అన్నవరంలో మే ఫెయిర్ హెటళ్లు మరియు రిసార్టులు నిర్మించనున్నారు.. రూ.525 కోట్ల పెట్టుబడి పెట్టనుండగా.. దాదాపు 750 మందికి ప్రత్యక్షంగా, వేయి మందికి పరోక్షంగా ఉద్యోగాలు రానున్నాయి.. నాలుగేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేయనున్నారు.. ప్రాజెక్టులో భాగంగా కన్వెన్షన్ సెంటర్, 250 హోటల్ గదులు. మినీ గోల్ఫ్ కోర్టు తదితర సదుపాయాలు. షాపింగ్ మాల్ సహా విల్లాలు ఏర్పాటు చేయబోతున్నారు. తిరుపతి పేరూరు వద్ద రూ. 218 కోట్లతో హయత్ ఇంటర్నేషనల్ హోటల్ నిర్మాణానికి కూడా ఆమోదం తెలిపారు.. 260 మందికి ప్రత్యక్షంగా, 1296 మందికి పరోక్షంగా ఉద్యోగాలు రానుండగా. మూడున్నర సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం టార్గెట్గా పెట్టుకున్నారు. విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురం సమీపంలోని కృష్ణపాలెం వద్ద హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రూ.1200 కోట్ల పెట్టుబడితో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 1800 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. తిరుపతి జిల్లా వరదాయ పాలెం మండలం కువ్వకోలి వద్ద సీసీఎల్ ఫుడ్ మరియు బెవరేజెస్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటు చేయనున్నారు. రూ.400 కోట్ల పెట్టుబడితో తలపెట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 950 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి.. కాఫీని సాగుచేస్తున్న 2500 మందికి కూడా లబ్ధి చేకూరనుండగా.. ఏడాదికి 16వేల టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా ఉంది. నెల్లూరు జిల్లా కృష్ణపట్నం సమీపంలో గోకుల్ ఆగ్రో రిసోర్స్ లిమిటెడ్ కంపెనీతో ఎడిబుల్ ఆయిల్ తయారీ ఫ్యాక్టరీని రూ.230 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్నారు. రోజుకు 1400 టన్నులు ఉత్పత్తి లక్ష్యంగా ఉండగా.. ప్రత్యక్షంగా 350 మందికి, పరోక్షంగా 850 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. 2500 మంది రైతులకూ ఉపయోగంగా ఉండనుంది. తిరుపతి జిల్లా శ్రీ సిటీ వద్ద కోకో బటర్, కోకో పౌడర్, కోకో మాస్ తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుంది.. ఏడాదికి 40 వేల టన్నుల తయారీ లక్ష్యంగా ఉండగా.. రూ.168 కోట్ల పెట్టుబడి పెట్టనున్నారు.. 250 మందికి ప్రత్యక్షంగా, 800 మందికి పరోక్షంగా ఉద్యోగావకాశాలు రానున్నాయి.. 3 వేల మంది రైతులకు



ప్రయోజనం చేకూరనుంది. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పర్యాటకశాఖ మంత్రి ఆర్ కె రోజా, వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, రెవెన్యూ, పర్యాటకశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, ల్యాండ్ అడ్మిని స్టేషన్ చీఫ్ కమిషనర్ జి సాయి ప్రసాద్, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్, జీఏడీ స్పెషల్ సీఎస్ కె ప్రవీణ్ కుమార్, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, జలవనరులశాఖ ముఖ్య కార్య దర్శి శశిభూషణ్ కుమార్, మార్కెటింగ్, సహకారశాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, హేండ్ లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ ముఖ్యకార్యదర్శి కె సునీత, పరిశ్రమలశాఖ కమిషనర్ ప్రవీణ్ కుమార్, ఎన్ఆర్ఈడీసీఏపీ వీసీ అండ్ ఎండీ ఎస్ రమణారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రేపు బెజవాడకు పురంధేశ్వరి

(మొదటిపేజీ తరువాయి)

కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని వీర్రాజు పిలుపునిచ్చారు. ఈ ఏర్పాట్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షిస్తున్నారు. 13వ తేదీన దగ్గుబాటి పురందేశ్వరి విజయవాడకు రానున్నారు. గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి ఆమె రోడ్డు మార్గాన విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయానికి వస్తారు. దీంతో గన్నవరం నుంచి విజయవాడకు వరకు భారీగా శ్రేణులు స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పండగ వాతావరణంలో నూతన అధ్యక్షురాలికి అపూర్వ స్వాగతం పలికేందుకు సిద్ధం అవుతున్నారు.ఉమ్మడి కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లాలకు చెందిన నాయకులతోపాటుగా ప్రకాశం జిల్లాకు చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు పురందేశ్వరికి స్వాగతం పలికేందుదుకు తరలి రానున్నారు. రాష్ట్ర నాయకత్వంతో పాటుగా, పార్టీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, సీఎం రమేష్, జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కూడ ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. దగ్గుబాటి పురందేశ్వరి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు కుమర్తె. నందమూరి తారక రామారావు ఉమ్మడి కృష్ణా జిల్లాలో చెరగని ముద్రవేశారు. నిమ్మకూరు నుంచి ఆరంభమైన ఎన్టీఆర్ జీవితం పార్టీ ఏర్పాటు చేసి అధికారం దక్కించుకునే వరకు వెళ్ళింది. అయితే కాల క్రమంలో వచ్చిన మార్పులు అనేకం.. ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ కేంద్రంగా భారతీయ జనతా పార్టీకి సారథిగా ఎన్టీఆర్ కుమార్తె దగ్గుబాటి పురందేశ్వరి పని చేయనున్నారు. తండ్రి రాజకీయ వ్యక్తిత్వాన్ని పుణికి పుచ్చుకొని అటు కాంగ్రెస్‌లో కేంద్ర మంత్రిగా పని చేసిన పురందేశ్వరి, ఇప్పుడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టనున్నారు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపటనున్న దగ్గుబాటి పురందేశ్వరికి అటు నిమ్మకూరు గ్రామం నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

## అధికారంలోకి రాగానే రైతులను ఆదుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

అన్నీ భర్తీ చేస్తాం. సక్సెస్‌కి షార్ట్ కట్ లేదు యువత కష్టపడితేనే జీవితంలో విజయం సాధిస్తారు. జగన్ పాలనలో రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేజీ నుంచి పీజీ వరకు విద్యను ప్రక్షాళన చేస్తాం. చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగాలు వచ్చేలా విద్యార్థులను సిద్ధం చేస్తామని లోకేశ్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని.. ఏపీకి 40వేల పరిశ్రమలు తెచ్చి, ఆరు లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని అన్నారు. జగన్ కరెంట్ ఛార్జీలు 9 సార్లు, ఆర్టీసీ ఛార్జీలు 3 సార్లు పెంచారన్నారు. నిత్యవసారాలు, పెట్రోలు, గ్యాస్ ధరలు సెంచరీలు దాటుతున్నాయని ఆయన విమర్శించారు. నా 153 రోజుల పాదయాత్రలో అందరూ జగన్ ప్రభుత్వ బాధితులేనని తెలుసుకున్నా. నేను అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని నమ్ముకున్నా. పాదయాత్రలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా... మైకు, స్టూలు లాక్కొన్నారు... ప్రజలు భయపడి మాట్లాడటం లేదు. ఆ భయం పోవాలని మీ మధ్యకి వచ్చా. మనమంతా బటన్ జనరేషన్‌గా మారిపోతున్నాం. పైకి రావాలంటే కష్టపడాలి. మనం నమ్ముకున్న దానికి పాటుపడాలని చెప్పుకొచ్చా రు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పంట పెట్టుబడులు ఇప్పుడు రెట్టింపు అయ్యాయన్నారు. మంత్రి కాకాణికి కల్తీ మద్యంపై ఉన్న అవగాహన వ్యవసాయం మీద లేదని.. ఆయనో కోర్టు దొంగ అంటూ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఏపీ.. రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానంలో ఉందన్నారు. అన్ని రంగాలని సమానంగా ముందుకు తీసుకువెళుతామని లోకేశ్ పేర్కొన్నారు.

## త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్..

అమరావతి, జూలై 11 (మనం న్యూస్): ఉపాధ్యాయుల ఉద్యోగాల కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తోన్న అభ్యర్థులకు శుభవార్త.. టెట్లో అర్హత సాధించి డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందా? అని ఎదురు చూస్తున్నారా? అయితే, మీరు సిద్ధం కావాల్సిన సమయం రానే వచ్చింది.. ఎందుకంటే.. ఆంధ్రప్రదేశ్లో త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కాబోతోంది. ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. విజయనగరం జిల్లా రాజాం మీడియాతో మాట్లాడిన మంత్రి.. ఉపాధ్యాయుల ఖాళీల భర్తీకి త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దీనికి సంబంధించిన ఫైల్ ప్రస్తుతం సీఎం దగ్గర ఉందని.. ఉపాధ్యాయ ఖాళీల భర్తీ ప్రకటన కోసం సీఎం కసరత్తు చేస్తున్నారని వెల్లడించారు మంత్రి బొత్స సత్యనారాయణ. కాగా, మరోవైపు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు జారీ చేసే అవకాశం కూడా ఉన్నట్టుగా తెలుస్తోంది.. ఇప్పటికే ఖాళీల భర్తీకి సీఎం ఆదేశాలు ఇచ్చినట్టుగా తెలుస్తుండగా.. దీంతో, ఏ శాఖల్లో ఎన్ని ఖాళీలు ఉన్నాయన్న లెక్కలను తీసే పనిలో అధికారులు మునిగిపోయారట.. మొత్తం 12 శాఖల్లో ఖాళీలున్నట్లు కూడా తెలుస్తుండగా.. ఎన్నికలు సమీపిస్తుండడంతో.. వరుసగా వివిధ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా ప్రచారం సాగుతోంది.

## నాలుగో తరగతి విద్యార్థి దారుణహత్య

అమరావతి, జూలై 11 (మనం న్యూస్): ఎన్నో ఆశలతో విద్యాభ్యాసం కోసం హాస్టల్‌లో చేర్పించిన కొడుకును దుండగులు హత్య చేయడం పట్ల విద్యార్థి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెంలోని పులిరామన్నగూడెంలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ బాలుర హాస్టల్‌లో నాలుగో తరగతి విద్యార్థి దారుణ హత్యకు గురయ్యాడు. ఉర్రింత గ్రామానికి చెందిన అఖిల్‌వర్ధన్ రెడ్డి అనే విద్యార్థి హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నాడు. ఎప్పటి మాదిరిగానే రాత్రి భోజనం చేసి నిద్రపోయాక అర్ధరాత్రి ముగ్గురు యువకులు హాస్టల్ లైట్లను ఆఫ్ చేసి సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులో హాస్టల్‌లోకి చొరబడ్డారు. అఖిల్ వద్దకు వెళ్లి దుప్పటిని కప్పేసి బయటకు తీసుకొచ్చి కొద్ది దూరంలో పాఠశాల ఆవరణలో హత్య చేశారు. మంగళవారం తెల్లవారుజామున హాస్టల్ వార్డన్ గమనించి పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు హాస్టల్‌కు చేరుకున్నారు. విగతజీవిగా ఉన్న కుమారుడిని చూసి తల్లిదండ్రులు బోరున విలపించారు. హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యంపై మండిపడుతూ హాస్టల్ గేట్‌వద్ద బైఠాయించారు. నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందితుల కోసం జాగిలాల సహాయంతో పోలీసులు గాలించారు. కాగా బాలుడి చేతిలో ఓలేఖ లభ్యం కావడం, అందులో హాస్టల్ నుంచి అందరూ వెళ్లిపోవాలని లేకపోతే అందరికీ ఇదే గతి పడుతుందని రాసి ఉండడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం



ఒంగోలు, జూలై 11 (మనం న్యూస్): ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం అర్ధరాత్రి దాటినతర్వాత దర్శి సమీపంలో ఓ పెండ్లి బస్సు సాగర్ కాల్వలోకి దూసుకెళ్లింది. దీంతో ఏడుగురు మృతిచెందారు. మరో 12మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక దర్శి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. క్రేన్ సహాయంతో బస్సును బయటకు తీశారు. బస్సు పొదిలి నుంచి కాకినాడ వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని చెప్పారు. ప్రమాద సమయంలో బస్సులో 45 మంది ఉన్నట్లు తెలుస్తున్నది. వివాహ రిసెప్షన్ కోసం కాకినాడ వెళ్లేందుకు పెళ్లి బృందం ఆర్టీసీ గరుడ బస్సును అదదెకు తీసుకుంది. అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో పొదిలి నుంచి బయలుదేరిన బస్సు.. దర్శి వద్ద ఎదురుగా లారీని తప్పించడానికి బస్సు డ్రైవర్ ప్రయత్నించగా అదుపుతప్పి సాగర్ కాల్వలో పడిపోయిందని తెలిపారు. మరణించిన వారిని పొదిలి గ్రామానికి చెందిన అబ్దుల్ అజీజ్ (65), అబ్దుల్ హాని (60), షేక్ రమీజ్ (48), ముల్లా నూర్జహాన్ (58), ముల్లా జానీబేగం (65), షేక్ షబీనా (35), షేక్ హీనా (6)గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనపై సిఎం జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోటు ఉండకూడదన్నారు. మతుల కుటుంబాలకు తోడుగా నిలవాలని సూచించారు. వివాహ రిసెప్షన్ కోసం కాకినాడకు వెళ్లేందుకు ఓ పెళ్లి బృందం 40 మందితో బస్సులో బయలుదేరారు. దర్శి సమీపంలోకి రాగానే, ఎదురుగా సడెన్‌గా ఓ వాహనం వచ్చింది. దాన్ని తప్పించబోతుండగా, బస్సు అదుపు తప్పి, ఎన్ఎస్పీ కాలువలోకి దూసుకెళ్లింది. దీంతో 7 మంది మరణించారు. డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా.. ఈ ఘటన సమాచారం అందుకొని.. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. బస్సు ప్రమాద స్థలాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ ప్రమాదంలో గాయపడినవారిని పరామర్శించారు. అధికారుల నుండి మృతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా.. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రమాదం జరగటం చాలా దురదృష్టకరమని అన్నారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతిచెందినవారి తరపు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని సౌకర్యాలు అందిస్తామని చెప్పారు. ఈ ప్రమాదంపై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీలో జరుగుతున్న వరుస ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. పెళ్లి బస్సు ప్రమాదంపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర దిగ్భాంరతి వ్యక్తం చేశారు. ఇది మాటలకందని విషాదమని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ప్రమాద ఘటనపై ఏపీ బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## 64 ఏళ్ల వయసులో.. డిప్యూటీ స్పీకర్ సాహసం

- గంట పాటు నీటిపై తేలియాడే యోగాసన ప్రక్రియ
- హాజరైన మంత్రి బొత్స, స్పీకర్ తమ్మినేని, డిప్యూటీ సీఎం రాజన్నదొర



విజయనగరం, జూలై 11 (మనం న్యూస్): విజయనగరం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర శాసన సభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి తన వయసును సైతం లెక్క చేయకుండా సాహసం చేశారు. గంట పాటు నీటిపై తేలియాడుతూ యోగ సాధన చేసి అందరినీ ఆశ్చర్యకితులను చేశారు. క్రీడా రంగ విశిష్టతను, క్రీడల ప్రాధాన్యతను నేటి యువతరానికి తెలియజేయాలనే సంకల్పంతో ఆయన చేపట్టిన కార్యక్రమం విజయవంతంగా సాగింది. జాతీయ స్విమ్మింగ్ పూల్ డేను పురస్కరించుకొని మంగళవారం స్థానిక ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సులోని స్విమ్మింగ్ పూల్‌లో డిప్యూటీ స్పీకర్ నిర్వహించిన జలాసన ప్రక్రియ అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణలు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రీడల ఆవశ్యకతను తెలుపుతూ డిప్యూటీ స్పీకర్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భావితర క్రీడాకారుల్లో తప్పకుండా స్ఫూర్తి నింపుతుందని.. చైతన్యం తీసుకొస్తుందని అభిప్రాయపడ్డారు. సామాజిక చైతన్యానికి, ప్రజల ఆరోగ్యానికి ఇలాంటి ప్రక్రియలు ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ.. డిప్యూటీ స్పీకర్ చేపట్టిన సాహసాన్ని అభినందించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మంగళవారం తలపెట్టిన యోగాసన ప్రక్రియ అట్టహాసంగా జరిగింది. వందలాది మంది ప్రజలు, ఆయన అభిమానులు విచ్చేసి వీక్షించారు. కరతాళ ధ్వనులతో అభినందనలు తెలిపారు. స్థానిక ప్రజలు, అభిమానుల సౌకర్యార్థం ఆక్వా స్పోర్ట్స్ కాంప్లె క్స్ ఆవరణలో, నగరంలో పలు చోట్ల ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేశారు. జలాసనం వేసిన తర్వాత మీడియాతో మాట్లాడిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి క్రీడల ప్రాధాన్యతను నేటి యువతరానికి తెలియజేయాలన్నదే తన ముఖ్య ఉద్దేశమని అందుకే ఈ వయసులో కూడా ఇలాంటి సాహసాన్ని చేశానని పేర్కొన్నారు. సెల్ ఫోన్లు, టీవీల మోజులో పడి యువత క్రీడలకు దూరం అవుతున్నారని వాటి ఆవశ్యకతను తెలుసుకొని క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నోప్రయోజనకర నిర్ణయాలు తీసుకుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన వంతుగా నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని వివరించారు. మహిళల కోసం ప్రత్యేకంగా పార్కును నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ప్రజలు కూడా వారి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ నిత్యం క్రీడా సాధన చేయాలని డిప్యూటీ స్పీకర్ హితవు పలికారు. వయసుతో సంబంధం లేని క్రీడ.. స్విమ్మింగ్ అని దీనిని రోజూ సాధనం చేయటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ సీఎం రాజన్నదొర, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాసు, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ సురేష్ బాబు, ఎమ్మెల్యేలు శంబంగి చిన వెంకట అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, జిల్లా ఎస్పీ ఎం.దీపికా, స్థానిక కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వాలంటీర్ల వ్యవస్థ లేకుంటే దేశం ఆగిపోదు

(మొదటిపేజీ తరువాయి)

వీరమహిళలతో పవన్ భేటీ అయ్యారు. సమావేశంలో జనసేనాని మాట్లాడుతూ.. ఎవరో పెట్టిన పార్టీని వైసిపి వాళ్లు తీసుకున్నారు. యువజనులు, శ్రామికులు, రైతులకు ఏమీ చేయని పార్టీ.. వైసిపి. నన్ను బెదిరించారు. డబ్బుతో మభ్యపెట్టాలని చూశారు. జగన్ అంటే కోపం లేదు.. ప్రభుత్వ విధానాలపైనే నాకు ద్వేషం. నాయకులు చేసిన తప్పులు ప్రజలపై ప్రభావం చూపిస్తాయి. ఉపాది హామీ కూలీల కంటే తక్కువగా వాలంటీర్ల వేతనాలు ఉన్నాయి. వాలంటీర్ వ్యవస్థ లేనప్పుడు దేశం ఆగిపోయిందా? ప్రజల వ్యక్తిగత సమాచారం మొత్తం వాలంటీర్ల వద్ద ఉంది. ఆ సమాచారాన్ని ఎక్కడకు తీసుకెళ్తున్నారు. అమ్మాయిల అదృశ్యంపై వైసిపి నేతలు ఎందుకు స్పందించరు? విషయాన్ని పక్కదోవ పట్టించేందుకే నాపై విమర్శలు చేస్తున్నారు. సేవ చేసేందుకు వచ్చిన వాలంటీర్లు, ప్రజలపై దాడులు చేస్తారా? వైసిపి నాయకుల మాటలకు నా భార్య కూడా ఏడుస్తోందని పవన్ పేర్కొన్నారు. జగన్ తన ఇంట్లో ఏం చేస్తే మనకెందుకు..?, పబ్జీ ఆడుకోనివ్వండి.. లేదంటే ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ ఆడుకోనివ్వండి. ప్రజల డబ్బుతో ఆన్‌లైన్ జూదం ఆడితే తోలు తీసేస్తాం. జగన్ అనే ప్రతీ మాట రేపిస్టులను తయారు చేస్తున్నది. మహిళలు రాజకీయాల్లోకి రాకుండా చేస్తున్నది. మహిళలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి రావాలి. వలంటీర్లపై నాకు కోపం లేదు. ఉపాధి కూలీలకు వచ్చే వేతనం కన్నా వారికి తక్కువ వస్తుందని పవన్ తెలిపారు. రాజకీయాల్లోకి రాకుండా నన్ను చాలామంది బెదిరించారు. ప్రలోభ పెట్టారు.. వందల కోట్లు ఇస్తామన్నారు. నన్ను డబ్బులతోనూ.. పదవులతోనూ కొనలేరు. నాయకులు చేసే తప్పిదాలు ప్రజల మీద.. కులాల మీద పడుతుంది. 2009లో వైఎస్ సీఎం అయ్యాక గ్రేటర్ హైదరాబాద్ అనగానే ఒక్కసారిగా అక్కడ భూముల రేట్లు పెరిగిపోయాయి. దీంతో ఇదంతా ఆంధ్ర వారి వలనే అని తెలంగాణ ప్రజలు అనుకునే పరిస్థితి వచ్చింది. జగన్ మా వాడు అని దళితులు ఆయనను గెలిపిస్తే.. మొదట వారినే జగన్ దెబ్బకొట్టారని పవన్ పేర్కొన్నారు. వైసీపీ పార్టీ వారిది కాదు.. వేరే వాళ్ల దగ్గర నుంచి తీసుకున్న పార్టీ. రైతుల పొట్టగొట్టి.. శ్రామికులను దోచుకున్న పార్టీ వైసీపీ. పబ్లిక్ పాలసీ రూపొందించడం అంత తేలికకాదు. ఉదాహరణకు కొల్లేరే. పర్యావరణాన్ని రక్షించాలనుకుంటే.. కొల్లేరుపై ఆధారపడిన రైతులు దెబ్బ తింటారు. రైతులను ఆదుకుందామంటే పర్యావరణం దెబ్బతింటుంది. సినిమాల్లో డ్యాన్స్ చేయవచ్చు ఇంకా ఏమైనా చేయవచ్చు కానీ రాజకీయాల్లో అది సాధ్యంకాదు. నేనేంటో నిరూపించుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## తిరుమలలో శాస్త్రోక్తంగా తిరుమంజనం

- పవిత్ర సుగంధ ద్రవ్యాలతో ఆలయశుద్ధి

తిరుమల, జూలై 11 (మనం న్యూస్): తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజ నాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేశారు. స్వామివారి మూలవిరాట్టును వంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆలయం వెలుపల టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ సంవత్సరంలో నాలుగుసార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగ ళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ నెల17వ తేదీన సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం ప్రారంభించారు. ఈ సందర్భంగా అష్టదళపాద పద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు రాంభూపాల్ రెడ్డి, మూరంశెట్టి రాములు, మారుతి



ప్రసాద్, మధుసూదన్ యాదవ్, డీఎల్వో వీర్రాజు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, అర్చకులు కిరణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా
# అర్హులైన అన్ని వర్గాల వారికి ఆర్థిక సాయం

- వాలంటీర్ల ద్వారా అర్హత ఉన్న వారిని గుర్తించి సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం
- జేసి





కుప్పం, జూలై 11, మనం న్యూస్ : రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి అర్హత మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నదని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం గుడిపల్లి ఎం పి డి ఓ కార్యాలయంలో, నిర్వహించిన జగనన్న సురక్షలో భాగంగా ఏర్పాటు చేసిన క్యాంపులలో జేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడిపల్లిలో జేసి మాట్లాడుతూ... జగనన్న సురక్ష కార్యక్రమం జూలై 1 నుండి ఆగష్టు 1 వరకు ఒక నెల రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి సచివాలయానికి ఒక రోజు కేటాయించి అధికారులు అందు బాటులో ఉంటారని, ప్రజలు గుర్తించి ప్రభుత్వం తరపున అందించే జనన, మరణ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్, ఆదాయ, కుల ధృవపత్రాలు ఇలా 11 రకాల ధృవపత్రాలను ఉచితంగా పొందవచ్చునని, ఆధార్ తో మొబైల్ నెంబర్ అనుసంధానం కూడా చేసుకోవచ్చునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అవ్వాతాతలు, వికలాంగులు, రైతులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, ఒంటరి మహిళలకు సంక్షేమ పథకాలను అందించి వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో ఉన్న వాలంటీర్లు వారికి కేటాయించిన 50 గృహాలలోని లబ్ధిదారులను గుర్తించి వారికి సంక్షేమ పథకాల వివరాలను తెలియజేసి సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతున్న దన్నారు. కౌలు రైతులకు సి సి ఆర్ సి కార్డులు అందించడం జరుగుతుందని, దీని ద్వారా కౌలు రైతులు పంట పెట్టుబడికి బ్యాంక్ రుణాలను పొందవచ్చునని తెలిపారు. పాడి రైతుల విన్నపం మేరకు అమూల్ డెయిరీకి పాలను విక్రయించే ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జేసి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధి కారులు,సచివాలయసిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

## గాజుల పెళ్లూరులో జగనన్న సురక్ష విజయవంతం



బుచ్చి నాయుడు కండ్రిగ, జూలై 11, మనం న్యూస్: మండలంలో మంగళవారం జరిగినటువంటి జగనన్న సురక్ష కార్యక్రమంలో సత్యవేడు శాసనసభ్యులు శ్రీ కోనేటి ఆదిమూలం అధ్యక్షతన. మరియు మండల పార్టీ అధ్యక్షులు అరణి విద్యానాథ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ గతంలో ఆదాయపత్రం నుంచి జనన మరణ పత్రాలు కావాలంటే అధికారుల చుట్టూ, మండల ఆఫీసులు చుట్టూ ప్రదక్షిణ చేయవలసి వచ్చేది. కానీ వైయస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక సచివాలయం వ్యవస్థ ద్వారా అవినీతి లేకుండా పాలన ప్రజలకు అందింది అన్నారు. ఇంకా ప్రభుత్వ పథకాలు అందని వారిని గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో నరసింహారావు ఎమ్మార్వో భార్గవి. మరియు మండల జెసిఎస్ కన్వీనర్ భాస్కర్ రెడ్డి. ఆలత్తూరు ఎంపీటీసీ కొగిల వరలక్ష్మి, పార్లపల్లి మాజీ సర్పంచ్ నన్నూరు పెంచలయ్య, నక్కపోయిన హరినాథ్.గాజుల పెళ్లూరు సర్పంచి. గంగయ్య. గాజులు పెళ్లూరు సచివాలయం కన్వీనర్స్, శంకరయ్య, శంకరయ్య, సత్యవతి. జయరామయ్య. సురుటుపల్లి దేవస్థానం డైరెక్టర్ అజయ్ కుమార్ రెడ్డి, నిరత్నం నాయుడు. తలారి వెట్టు సచివాలయం కన్వీనర్. తిరుపాలు.పార్లపల్లి సర్పంచ్ చలపతి. కొత్తపాలెం సర్పంచ్. కోకిల రమేష్. గిరిరెడ్డి. ధర్మయ్య. చంద్రారెడ్డి. తులసి. తదితరులు పాల్గొన్నారు..

## పిబి నత్తంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్



కుప్పం, జూలై 11, మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించి పిబి. నత్తం గ్రామంలో జేసి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందవలసిన సంక్షేమ పథకాలు అందడంలో ఏవైనా లోటుపాట్లు ఉన్నట్లైతే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సవరించడం జరుగుతుందని తెలిపారు. అమూల్ పాల డెయిరీ ప్రభుత్వ భాగస్వామ్యంతో నడపబడుతుందని, అధిక ధరలకు పాల సేకరణ చేయడం జరుగుతుందని, పాడిరైతులు గుర్తుంచుకోవాలన్నారు. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుప్పం ఆర్డిఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నుండి పొందే 11 రకాల సర్టిఫికేట్లను వాలంటీర్ల ద్వారా తెలుసుకుని ఉచితంగా అందించబడుతుందని, రెవెన్యూ సమస్యలు, ఆధార్ సంబంధిత సమస్యలను పరిష్కారంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో మల్లన్న స్వామికి టెంకాయలు సమర్పించిన టిడిపి శ్రేణులు



శ్రీశైలం, జులై 11, మనం న్యూస్ : యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తి అయిన సందర్భంగా నారా లోకేష్‌కి మల్లన్న ఆశీస్సులు ఉండాలని టెంకాయలు సమర్పణ, ఆలయ ముందు బాగాన గంగాధర మండపం వద్ద 501 టెంకాయలను సమర్పించి మొక్కులు తీర్చుకున్న టిడిపి శ్రేణులు.

## సేద్యగాళ్ళుగా ప్రజలకి వాలంటీర్లు సేవ చేస్తున్నారు

- ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి
- జగనన్న సురక్షతో ప్రజలకి ఉచితంగ సర్టిఫికెట్లు
- మేయర్ శిరీష, కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జూలై 11, మనం న్యూస్ : రాష్ట్రంలోని ప్రతి ఒక్క వాలింటీరు తమ ప్రాంతంలోని ప్రజలకు సేధ్యగాళ్ళుగా సేవ చేస్తున్నారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలో శ్రీకృష్ణానగర్, బైరాగిపట్టెడ, కుమ్మరతోపు వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపులలో సర్టిఫికెట్లను అందజేసే కార్యక్రమంలో తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, తిరుపతి అర్బన్ తాసిల్దార్ వెంకటరమణ, కార్పొరేటర్లు హాజరై సర్టిపికెట్లు అందచేశారు. మూడు క్యాంపులలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకి ఏ సర్టిఫికెట్లు అవసరమైనా, పథకాల గురించి ప్రజలు తెలుసుకోవాలన్నా, ఇంటి సభ్యులుగా మారిపోయి సేవలందిస్తున్న వాలంటీర్లను సంఘ విద్రోహులుగా పవన్ కళ్యాణ్ ముద్రవేయడం తగదన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ నాలుగేళ్ళలో అన్ని పథకాల ద్వారా ప్రజలకు అందిన మొత్తం 2 లక్షల 35 వేల కోట్ల రూపాయలన్నారు. అక్కచెల్లెమ్మల రుణాలను మాఫీ చేస్తానని చెప్పి వారి ఖాతాల్లోకి ఇప్పటికే మూడు విడతలగా 21 వేల కోట్లు జమ చేసారని, నాడు నేడు 50 వేల కోట్ల రూపాయాలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలను ఆధునికరించి వారికి అవసరమైన నాణ్యత కల్గిన పుస్తకాలను, యూనిఫామ్ ఇచ్చి ప్రోత్సహిస్తున్న జగనన్నకు మనమంతా అండగా నిలబడాలని ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి సమపాళ్ళలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి మనమంతా తోడ్పాటును అందిస్తే రానున్న కాలంలో మరింత అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతుందన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రజలకు ప్రజా పథకాలను అందిస్తూ, ఇంకా ఎవరైన అర్హులు మిగిలిపోయరా అనే తలంపుతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జగన్ మోహన్ రెడ్డిని మళ్ళి మీరంతా ఆశీర్వదించాలని మేయర్ డాక్టర్ శిరీష కోరారు. కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతి నగరంలో గత కొన్ని వారాలుగా వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి సర్టీఫికెట్లు అవసరమైన వారి దగ్గర దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, మంజూరు అయిన సర్టిఫికెట్లను జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ముఖ్యమైన క్యాస్ట్, ఇన్ కమ్, ప్యామిలి సర్టిపికెట్, ఆధార్ అప్ డేట్ లాంటి 11 సర్టిపికెట్లను ఇస్తున్నామని, ప్రజలు ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఉపయోగించు కొని, వారికి అవసరమైన సర్టిఫికెట్లను ఉచితంగ పొందాలని కమిషనర్ హరిత ఐఏఎస్ విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ నిరంతరం పేదలకు నవరత్న పథకాలను దూరం చేయలనే కుట్రతో వస్తున్న ప్రతి పక్ష పార్టిలను నమ్మ వద్దని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు రాజమ్మ, తూకివాకం షాలిని, రామస్వామి వెంకటేశ్వర్లు, ఆరణి సంధ్య, నరేంద్రనాధ్, కో ఆప్షన్ సభ్యులు ఇమామ్, అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు వెంకటమునిరెడ్డి, తూకివాకం మహీ, మోహన్, కొల్లి రఘురామిరెడ్డి, ఉదయగిరి రమేష్, శివా, డిష్ చంద్రా, తిమ్మారెడ్డి, డిఈలు రవీంధ్రరెడ్డి, మహేష్, ఆర్.ఐలు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సు శ్రామికులు జర్నలిస్టులు

- ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభం,కళ్లు లాంటి మీడియాకు సంపూర్ణ స్వేచ్ఛ ఉండాలి
- మిమ్మల్ని గౌరవించడం అంటే మమ్మల్ని మేముగౌరవించుకోవడమే...
- నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యుల సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ నేత రెడ్డి సాహెబ్ వెల్లడి



మదనపల్లి, జూలై 11, మనం న్యూస్: మదనపల్లి పట్టణం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీనీ తదనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు రెడ్డిసాబ్ మీడియాతో మాట్లాడుతూ అనుక్షణం సమాజ శ్రేయస్సు కోసం పరితపించే శ్రామికులే జర్నలిస్ట్ లు. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే మీడియాకు సంపూర్ణ స్వేచ్ఛ ఉండాలి. వ్యవస్థలోని లోపాలను నిర్భయంగా, నిజాయితీగా వెలికితీసే జర్నలిస్ట్ ను గౌరవించు కోవడం అంటే మనల్ని మనం గౌరవించుకున్నట్టేనని మదనపల్లె కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ఎస్. రెడ్డి సాహెబ్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఇటీవల నూతనంగా ఏర్పడిన మదనపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులను ఆయన ఘనంగా సన్మానించారు. నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షులు శ్రీధర్ బాబు, బాలకృష్ణ యాదవ్ మరియు ప్రధాన కార్యదర్శి నక్కింటి చంద్ర, సంయుక్త కార్యదర్శి శేఖర్ బాబు, కోశాధికారి కిరణ్ కుమార్ లను కాంగ్రెస్ నాయకులు సాధరంగా ఆహ్వానించి దుశ్శాలువలు కప్పి...స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన ప్రెస్ క్లబ్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ప్రెస్ క్లబ్ వారికి భవిష్యత్తులో తన సంపూర్ణ, సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. నిజాన్ని నిర్భయంగా చెప్పే ధైర్యంతో, ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ అనేక ప్రజా సమస్యలను పాలకుల దృష్టి కి తెచ్చే జర్నలిస్ట్ లు నిజంగా సామాజిక ఇంజనీర్లని ఆయన కొనియాడారు. ముఖ్యంగా కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎంతోమందికి ప్రాణదానం చేసిన వెలుగు దివిటీలు మీడియా మిత్రులు అని ప్రశంసించారు. ఈ కార్యాలయంలో తనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వై సురేంద్ర రెడ్డి, మాజీ కౌన్సిలర్ మీనా కుమారి మేడం, మహబూబ్ పీర్, బక్షు మహమ్మద్, ఇంకా పలువురు పాల్గొన్నారు.

## శివుడిని దర్శించుకున్న భట్టీ విక్రమార్క



శ్రీకాళహస్తి, జూలై 11, మనం న్యూస్ : దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను తెలంగాణ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మ కర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీని వాసులు దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ప్రత్యేక రాహు కేతు పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీ దక్షిణ మూర్తి సన్నిధి వద్ద శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలిఅధ్యక్షులు వారిని శేషవస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్ర పటాన్ని, తీర్థప్రసాదాలను అందచేశారు.

## డికె పల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సుధీర్




కుప్పం, జూలై 11, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ లోని 10,11,12 వార్డులకు సంబంధించిన డీకే పల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్లు మమతా విజయ్ మాధవి మోహన్ రాం మరియు ఇంచార్జ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగింది,కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డెప్ప హాజరయ్యారు, కుప్పం మున్సి పల్ చైర్మన్ డా.సుధీర్, మరియు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ సమక్షంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి పెద్దలు ఎంపీ మాట్లాడుతూ వాలంటీర్లు అందరూ వారి కేటాయించిన 50 ఇంట్లో ప్రతి ఒక్కరికి కావలసినటువంటి సర్టిఫికెట్లు క్యాస్ట్, ఇన్కమ్, నేటివిటీ, బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు రెవిన్యూకి సంబంధించినటువంటి ముటేషన్, వన్ బి, అడంగల్ ఇటువంటి సుమారు 11 సర్టిఫికెట్లు వారికి ఫ్రీగా డబ్బులు తీసుకోకుండా సచివాలయంలో అందిస్తున్నాము మీరు ప్రతి ఒక్కరు మీకు మంచి చేసే మన అందరి ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించాలని కోరారు,ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రార ంభించడం జరిగింది. అదేవిధంగా రిజిస్ట్రేషన్ వంటివి కూడా సచివా లయంలో చేయబడును దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలని కోరుచున్నాము కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గణపతి ,నాగరాజ్ , ఏఎంసి డైరెక్టర్ కదిరప్ప నాయకులు భాగ్యరాజ్ మైనార్టీ అధ్యక్షులు సర్దార్ బాషా,, వెంకటేష్ , సచివాలయ కన్వీనర్లు కుమార్ , అరుణ్ మరియు వైఎస్ఆర్సిపి లీడర్లు, నోడల్ ఆఫీసర్, ,మరియు మున్సిపాలిటీ సిబ్బంది, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ప్రజలు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నాగరికతకు చిహ్నాలు రహదారులు

- ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి



తిరుపతి కార్పొరేషన్, జూలై 11, మనం న్యూస్ : ఏ నగరమైన అభివృద్ధి జరగాలంటె ముఖ్యంగా రహదారులు అవసరమని, నాగరికతకు చిహ్నాలు నూతన రహదారుల నిర్మాణాలని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్న 14వ డివిజన్లోని శ్రీనివాస కళ్యాణమండపాల ప్రక్కనుండి నిర్మించిన నూతన సిసి రోడ్డును ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణలు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ మధ్య తరగతి నగరాల్లోనే తిరుపతి నగరంలో ఏర్పాటు అవుతున్న అభివృద్ధి రహదారులు మరెక్కడా జరగడంలేదన్నారు. గత నాలుగు నెలలకు ముందు వరకు శ్రీనివాస కళ్యాణ మండపాల ప్రక్కన వెల్లెందుకు ప్రజలు చాలా అవస్థలు పడిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ, నేడు కోటి యాభై లక్షలతో సిసి రోడ్డు నిర్మించడం వలన రాఘవేంద్రనగర్, కేశవాయనగుంట, ఎస్.జి.ఎస్ ప్రాంతాల ప్రజలకు ఎంతో అనుకూలంగ వుందన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో, కమిషనర్ హరిత పర్యవేక్షణలో నిరంతరం ప్రజలకు అవసరమైన రహదారులు నిర్మించడం, కాలువలు నిర్మించడం, పరిశుభ్రతకు పాటుపడడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, నాయకులు అనీల్ రెడ్డి, జాషువా, రెడ్డివారి ప్రభాకర్ రెడ్డి, గోవింధ్ రెడ్డి, ఎస్.ఈ మోహన్, ఎం.ఈ చంద్రశేఖర్, డిఈ మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, శానిటేషన్ సూపర్ వైజర్ చెంచెయ్య తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోటల్లో సస్యరక్షణ చేపడితే అధిక దిగుబడి సాధ్యం



చంద్రగిరి, జులై 11,మనం న్యూస్: మామిడి తోటల్లో కోత అనంతరం రైతులు సస్యరక్షణ పనులు చేపడితే అదిక దిగుబడి సాధ్యం అని ఏడిఏ రాధాదేవి అన్నారు. మంగళవారం చంద్రగిరి మండలం పనపాకంలో జిల్లా వనరుల కేంద్రం తిరుపతి, ఎటియంఎ (అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) వారి సౌజన్యం తో మామి డి తోటలలో కోత అనంతరం తీసుకోవలసిన సస్య రక్షణ పద్ధతుల పైనా రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఏ పంటలు వేయాలన్నా సస్యరక్షణ తప్పనిసరి అన్నారు.కోత అనంతరం చెట్లకు 15 నుండి 20 రోజులు విశ్రాంతిని ఇచ్చి అనంతరం కొమ్మ కత్తిరింపులు, వెంటనే కాపర్ అక్సీ క్లోరైడ్ 3 గ్రా, క్లోరోపైరిపాస్ 3 మి.లీ. , వేప నూనె 1500 పిపియం 3 మి.లీ. ఒక లీటర్ నీటికి కలిపి కాండము పై, కొమ్మలపైన చెట్టు అంతా బాగా తడిచేలాగా పిచికారి చేయాలని తెలిపారు. తరువాత లోతు దుక్కులు 2 సార్లు చేసుకుని 10 సం. ల పైబడిన చెట్లకి 1 కేజీ యూరియా, 5 కేజీ ల సింగిల్ సూపర్ పాస్ఫేట్, 1 కేజీ పొటాష్ , 100 కేజీ ల పశువుల ఎరువును చెట్ల పాదులలో వేయాలని తెలిపారు.వేరుశనగ పంటలో విత్తన సుద్ధిచేసి టిసిజిఎస్-1694 (వశిష్ఠ)రకం ఆకుతెగులు, నెక్రోసిస్ వంటి వ్యాధుల ను తట్టుకో గలదన్నారు. అలాగే వరిలో కె యన్ యం -1638, యంటి యం-1010 రకాలు అదిక దిగుబడి నిస్తూ వ్యాధులను తట్టుకోగ లదన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ ఎఓ,శ్రీనివాసులు, హార్టికల్చర్ శాఖ ఏఓ, శైలజ,హార్టికల్చర్ సహాయకులు ప్రియాంక, రైతు లు అరిగిల రామ చంద్రయ్య, గేనే సుబ్బయ్య, కసాగోపాల్,అమాస నాగేశ్వరరావు, నాగభూషణం,డి.మునిరత్నం,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

తిరుపతిటౌన్, జూలై 11, మనం న్యూస్: రోడ్ రవాణా, జాతీయ రహదారుల శాఖ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఈ నెల తేది 12,13 రెండు రోజుల పాటు తిరుపతి జిల్లాలో పర్యటించనున్నట్లు ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని జేసి డికె బాలజి అన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లో కేంద్ర మంత్రి పర్యటనపై జిల్లా అధికారులతో జెసి సమీక్ష నిర్వహించి పలుసూచనలు చేసారు. ఈ నెల 12 న సాయంత్రం 4.15 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 4.45 గంటలకు కొత్త పాలెం వద్ద గల జాతీయ రహదారి వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంబిస్తారు. రాత్రి 7.15 గంటలకు స్థానిక తాజ్ హోటల్ వద్ద ఎలక్ట్రికల్ బస్సు రిట్రో ఫిట్టేడ్ పరిశీలించి ప్రారంభిస్తారు. రాత్రి తిరుమలలో బస చేసి ఈ నెల 13 న ఉదయం తిరుమల శ్రీవారి తోమాల సేవలో పాల్గొంటారు. ఉదయం 10.15 గంటలకు తిరుచానూరు శ్రీ పద్మవారి అమ్మవారి దర్శించుకొని 11.10 గంటలకు ఎస్.వి యూనివర్సిటీ స్టేడియంలో జాతీయ రహదారులను జాతికి అంకితం చేయయున్న కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మ 12.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని హెలికాప్టర్ లో అన్నమయ్య జిల్లా నక్కల దిన్నె వద్ద గల స్వాస్థ్య హాస్పిటల్ ప్రారం భించి తిరిగి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని సాయంత్రం 4.45 గంటలకు



నాగపూర్ తిరుగు ప్రయాణం కానున్నారని వివరిం చారు. బుధవారం ఎయిర్ పోర్ట్ వద్ద, జాతీయ రహదారి వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని, గురువారం ఎస్.వి.యునివర్సిటీ స్టేడియం వద్ద జరిగే బహిరంగ సభ వద్ద విధులు కేటాయించిన అధికారులు ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని అన్నారు. సభాస్థలి వద్ద వాటర్ ఏర్పాటు, పార్కింగ్, పరిశుభ్రత వంటివి వాటిపై దృష్టి పెట్టాలని అన్నారు. కట్టు దిట్టమైన పోలిస్ భద్రతా ఏర్పాట్లు వుండాలని అన్నారు. ఈ సమీక్షలో డి ఆర్ ఓ



కోదండరామి రెడ్డి, అడిషనల్ ఎస్ పి వెంకట్రావు, నగరపాలక కమిషనర్ హరిత, జాతీయ రహదారుల పి.డి.లు. వెంకటేశ్వర్లు, దేవేష్ గోయల్, కార్తిక్, ఆర్డిఓ కనక నరసా రెడ్డి, రామారావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. నేటి ఉదయం ఎయిర్ పోర్ట్ వద్ద, జాతీయ రహదారి వద్ద మొక్కలు నాటే ప్రాంతాన్ని , ఎస్.వి.యునివర్సిటీ స్టేడియం వద్ద జరిగే బహిరంగ సభ జరగనున్న ప్రదేశాన్ని జెసి పరిశీలించి పలు సూచనలు చేసారు.

## లారీ సహా రూ.50లక్షల గోవా మద్యం సీజ్

- నలుగురు ప్రధాన నిందితులు అరెస్ట్..
- పరారీలు మరికొందరు
- ఐచర్ లారీ, ఎస్కార్ట్
- బొలెరో వాహనం సీజ్





మదనపల్లి క్రైమ్, జూలై 11, మనం న్యూస్: : ఐచర్ లారీ, బొలెరో వాహనం సహా 12 వందల కేసుల గోవా మద్యం మంగళవారం మదనపల్లి ఎస్ఇబి పోలీసులు సీజ్ చేసి నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా మరో మరికొందరు నిందితులు పరారీలో ఉన్నారు. ఎస్ఇబి సిఐ శ్రీహరి రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అందిన పక్కా సమాచారంతో సెబ్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడులలో మంగళవారం మదనపల్లి కందూరు రోడ్డు లోని నిమ్మనపల్లి మండలం, అక్క గార్లకుంట సమీపంలోని ఎగువ మాసిరెడ్డిగారి పల్లి ఇటుకుల బట్టీల వద్ద ఐసర్ లారీలో అన్లోడ్ చేస్తున్న 12 కేసుల గోవా మద్యాన్ని గుర్తించారు. లారీకి ఎస్కార్ట్ గా ఉపయోగించిన బొలెరో వాహనం సహా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అమ్మకానికి సిద్ధంగా దాచి ఉంచిన1200 కేసుల గోవమద్యాన్ని సీజ్ చేశారు. ఈ కేసులో మాచిరెడ్డిగారిపల్లికి చెందిన మల్ రెడ్డి, రెడ్డిశేఖర్, బావాచారి ముబీనా లను అరెస్టు చేశారు. ఇంకా పలువురు పరారీలో ఉన్నట్లు విశ్వాసినియ సమాచారం వీరందరిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని సీఐ శ్రీహరి రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో సీఐ శ్రీహరి రెడ్డి, ఎస్సై అంజాద్ భాష, హెడ్ కాని స్టేబుల్ త్రిపురేంద్రుడు, హరికుమార్, ముని రామయ్య, చంద్ర శేఖర్ కానిస్టేబుల్ రూప్ కుమార్, దామోదర, ప్రసన్న కుమార్, లవ కుమార్, రేఖా రాణి, జ్యోత్స్న, మహా జబీనా, తదితరులున్నారు

## కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఆర్డీఓ ఎంఎస్ మురళి



మదనపల్లి, జూలై 11, మనం న్యూస్: కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆర్డీఓ ఎంఎస్ మురళి ఆదేశించారు. మంగళవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 13వ తేదీన కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నమయ్య జిల్లా మదనపల్లిలో పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై డివిజన్ స్థాయి అధికారులతో ఆర్డీఓ ఎంఎస్ మురళి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ అన్నమయ్య జిల్లా మదనపల్లిలో కేంద్రమంత్రి పర్యటిస్తున్నారని, ఆ పర్యటనను అధికారులందరూ సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలీసులు కట్టుదిట్టంగా బందోబస్తు కల్పించాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పక్కాగా ప్రోటోకాల్ విధులు నిర్వర్తించాలని కోరారు. శాఖల వారీగా కేటాయించిన విధులను పక్కాగా చేయాలని సూచించారు. ఈ సమీక్షలో డీఎస్పీ కేశప్ప, మున్సిపల్ కమిషనర్ కే ప్రమీల, సబ్ కలెక్టర్ కార్యాలయపు ఎ. ఓ శేషయ్య, ఎన్ హెచ్, ఆర్ అండ్ బి, వైద్య శాఖ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మకు సారె సమర్పించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

చంద్రగిరి, జూలై 11, మనం న్యూస్ : శ్రీనివాస మంగాపురంలోని కనకదుర్గమ్మ ఉత్సవాలలో భాగంగా స్థానిక శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మంగళవారం అమ్మవారికి సారె సమర్పించారు. ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హర్షిత్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం





తిరుమల, జూలై 11, మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 17వ తేదీన సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయం వెలుపల టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి మీడియాతో మాట్లా డుతూ సంవత్సరంలో నాలుగు సార్లు అనగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్స వాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు,శ్రీవారిఆలయం లోపల ఉప దేవాల యాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారని చెప్పారు. కాగా, స్వామివారి మూల విరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనం తరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామి వారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు రాంభూపాల్ రెడ్డి, శ్రీ మూరంశెట్టి రాములు, మారుతి ప్రసాద్, మధుసూదన్ యాదవ్, డిఎల్వో వీర్రాజు, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, అర్చకులు కిరణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు చేపట్టకపోతే రద్దు కావడం ఖాయం



- జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

వి కోట, జూలై 11, మనం న్యూస్: ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, జగనన్న కాలనీలలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను చిత్తూరు జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ ఆదేశించారు. వి కోట మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం వారు పరిశీలించారు. వీకోట గ్రామపంచాయతీ పాపేపల్లి సమీపంలోని జగనన్న లేఅవుట్ లో ఇండ్ల నిర్మాణాలను, నాణ్యతను పరిశీలించి పనుల్లో వేగం పెంచాలన్నారు. నిర్ణీత కాలవ్యవధి లోపల ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసేందుకు అధికారులు శ్రద్ధ చూపాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు అడ్వాన్స్ నగదు చెల్లింపు ద్వారా ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. గడువు లోపు ఇల్లు నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల ఇండ్లను, ఇంటి పట్టాలను రద్దు చేయడం జరుగుతుందని ఈ విషయం లబ్ధిదారులకు తెలియజేయాలని అధికారులు ఆదేశించారు. కాలనీలో మౌలిక సదుపాయాలు పూర్తిగా ప్రభుత్వమే చేపడుతుందని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. లేఅవుట్ పరిధిలోని గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ స్థలాన్ని వారం లోపు ప్రత్యామ్నాయ స్థలానికి మార్పు చేయాలని తాసిల్దారును ఆదేశించారు. అనంతరం బంగ్లా ఊరు సమీపంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఓగు సమీపంలో ఆర్ బి కే భవనాలను పరిశీలించారు. ఓగు సచివాలయంలో సిబ్బందితో సమావేశమై జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నుండి ఉచితంగా 11 రకాల ధ్రువపత్రాలు ఉచితంగా పొందే అవకాశం ఉందన్న విషయాన్ని ప్రజలకు తెలియజేసి ,వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని ఆదేశించారు. వీరి వెంట ఎంపీపీ యువరాజ్ , వైస్ ఎంపీపీ తమీంఖాన్ , ఎమ్మార్వో చిట్టిబాబు ,హౌసింగ్ అధికారులు ,రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే సీఎం ఇంటి ముట్టడికైనా సిద్ధమే

- ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రకటన

తిరుపతి, జూలై 11, మనం న్యూస్: అంగన్వాడీ వర్కర్ల సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిష్కరించకుంటే తాడే పల్లిలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడించడానికైనా వెనుకాడేది లేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అన్నారు. మంగళవారం మధ్యాహ్నం అంగన్వాడీ కార్మికులు వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. వేలాది మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లకు నేతలు భోజనాలు వండారు. ఈ సందర్భంగా మురళి మాట్లా డుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయమని కోరడం నేరం కాదని అన్నారు. కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లిస్తుంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా మాట్లాడటం సమంజసం కాదని అన్నారు. రాష్ట్రంలో 2017 వ సంవత్సరం నుంచి టీఏ బిల్లులు కూడా ఇవ్వకుండా ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తున్నదని తీవ్రస్థాయిలో విమర్శించారు. కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు అంగన్వాడీలను మనుషులుగా కూడా చూడడం లేదని విమర్శించారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. వాణిశ్రీ అధ్యక్షు రాలు పద్మ లీలలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 27 జిల్లాల్లో 36 గంటల ధర్నా జయప్రదంగా జరిగిందని, 12వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో సమస్యలు పరిష్కరించకుంటే ముఖ్యమంత్రితో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. తెలంగాణ కంటే అధిక వేతనాలు ఇస్తామని పదే పదే చెప్పిన జగన్ మోహన్ రెడ్డి తెలంగాణలో వర్కర్లకు ఆంధ్ర కంటే అదనంగా రూ.2000లు ఇస్తున్న విషయాన్ని విస్మరించారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అధికారం చేపట్టిన నాలుగున్నర ఏళ్లలో ఒక్కరోజు కూడా అంగన్వాడీల సమస్యలపై సమీక్ష చేయకపోవడం పట్ల అంగన్వాడి నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో సమస్యలు పేరుకు పోతున్నాయని ముఖ్యంగా ఉద్యోగ కార్మికులు తీవ్రస్థాయిలో ఇబ్బ ందులు ఎదుర్కొంటున్నారని స్కీం వర్కర్ల గురించి చెప్పాల్సిన అవసరం లేదని భారీ స్థాయిలో వేధింపులు గురి చేస్తున్నారని గుర్తు చేశారు. తిరుపతి జిల్లాలోని 34 మండలాల్లో కార్య కర్తలు అంగన్వాడీ సెంటర్లు మూసివేశారన్నారు. అంగన్వాడీలు పెద్ద ఎత్తున తరలి రావడం శుభ పరిణామమని వారు అన్నారు.

### జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం

అంగన్వాడి వర్కర్లు చేపట్టిన 36 గంటల నిరసన దీక్ష సందర్భంగా జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ అంగన్వాడీల నుంచి వినతి పత్రం స్వీకరించారు. సమస్యలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని డీకే బాలాజీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన అంగన్వాడీ నేతలు, గౌరవాధ్యక్షులు కేఎన్ఎన్ ప్రసాదరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, శ్రామిక మహిళా కన్వీనర్ ఆర్.లక్ష్మి వివిధ ప్రజా సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు.

## అమూల్ పాల సేకరణ కేంద్రాన్ని పరిశీలించిన జేసి

వి.కోట, జూలై 11, మనం న్యూస్: పాడి పోషణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి ని పొందడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందేందు కు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం రాత్రి వి.కోట మండలం పత్రపల్లి సచివాలయ పరిధిలో పత్ర పల్లి గ్రామంలో అమూల్ పాల సేకరణ కేంద్రంను జెసి పరిశీలించి మహిళా పాడి రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగాఅభివృద్ధి చెందేందుకు స్వయం ఉపాధి నిమిత్తం పాడిపోషణ ఎంతగానోఉపకరిస్తుందని తెలిపారు. అమూల్ పాల సేకరణ కేంద్రంలో కనీస ధర రూ.33. 25 పైసలు నుండి గరిష్టంగా 43 రూపాయల వరకు ధర రావడం జరుగు తున్నదని,పాడి పోషణ ద్వారా అభివృద్ధి చెందేందుకు గడ్డి కత్తిరించే యంత్రాలు, పాలు పితికే యంత్రాలు సబ్సిడీతో మంజూరు చేయాలని మహిళా పాడి రైతులు జెసి దృష్టికి తీసుకొని వచ్చారు. దీనిపై జిల్లా జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత శాఖాధికారులతో ఈ విషయంపై చర్చించి చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డీఓ శివయ్య, ఎంపీపీ యువరాజ్ ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలపై వాలంటీర్ల నిరసనలు



బంగారుపాలెం, జూలై 11, మనం న్యూస్: చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారు పాల్యం మండలం, నాలుగు రోడ్ల కూడలిలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలపై నిరసన కార్యక్రమాలు వాలంటీర్స్ చేపట్టి దిష్టిబొమ్మను దగ్నం చేశారు. వాలంటీర్లు మౌనిష,, అరుణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతో వాలంటీర్ వ్యవస్థను స్థాపించి ప్రజలకు ప్రభుత్వానికి మధ్యవర్తిగా వాలంటీర్ నియమిం చడం జరిగిందని, ఈ వాలంటీర్ వ్యవస్థలో ఈనెల 1వ తారీకు ఐదు గంటలకు తలుపు తట్టి మేము పెన్షన్ ఇస్తున్నా ఎంతో మంది వికలాంగులు, వృద్ధాప్యంలో ఉన్నవారు, నడవలేక ఇబ్బంది పడుతున్న అవ్వ తాతల కోసం మేము ఉదయం 5 గంటలకు వెళ్లి తలుపులు తట్టి పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయడం కోసం ప్రభుత్వం మమ్మల్ని నియమించింది .సచివాలయ వ్యవస్థలో మేము రాష్ట్రం మొత్తం మీద మూడు లక్షల మంది పని చేస్తున్న, గౌరవ వేతనం 5000 రూపాయల తీసుకుని మేము గౌరవంగా పనిచేస్తున్న మమ్మల్ని, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సచివాలయ వ్యవస్థ గురించి ఇంత నీచంగా మాట్లాడటం సబబు కాదని ఈరోజు బంగారుపాళ్యంలో నిరసన కార్యక్రమం చేసి అతని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వాలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని వాలంటీర్లు వ్యవస్థకు క్షమాపణ చెప్పాలని మూకుమ్మడిగా ధర్నా నిర్వహించారు . లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా అతనిపై కేసులు పెట్టి, ప్రత్యేకమైన సెక్షన్లు పెట్టి మా వాలంటీర్లను అవమానించినందుకు తగిన రీతిలో బుద్ధి చెబుతామని తెలిపారు. సమాజంలో హిందూ సాంప్రదాయాన్ని మరచి, ఆడవారికి ద్రోహం చేసి, మూడు పెళ్లిళ్లు చేసుకున్న ఇతను మా గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడుందని వారు మండిపడ్డారు.ఈ సందర్భంగా బంగారుపాలెం వాలంటీర్ లు మౌనిష, అరుణ, సహచర సిబ్బంది పాల్గొన్నారు.

## మదనపల్లె క్రికెట్ లీగ్‌ను విజయవంతం చేయండి




మదనపల్లె క్రైమ్, జూలై 11, మనం న్యూస్: మదనపల్లె పట్టణంలోని మిషన్ కాంపౌండ్ లో మొట్ట మొదటిసారిగా ఫ్లడ్ లైట్స్ వెలుగులో ఈనెల 13 నుంచి 15 వరకు గాజుల శ్రీకాంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదనపల్లె క్రికెట్ లీగ్ను విజయవంతం చేయాలిన ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఎన్ఆర్ఐ శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లెలో యువతను ప్రోత్సహించేందుకు ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పగటి పూట ఎండలో కాకుండా మొట్టమొదటి సారి ఫ్లస్ లైట్ లో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే 13 టీములు ఈ పోటీలకు నమోదు చేసుకున్నారన్నారు. వీరందరికి కూడా క్రీడా దుస్తులతో పాటు క్రికెట్ ఆడేందుకు అవసరమైన కిట్లు సంస్థ తరపున ఉచితంగా అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతీ రోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. యువతతో పాటు ప్రజలను ఉత్సాహ పరిచేందుకు గిఫ్ట్ కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. క్రికెట్ చూసేందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు. కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు నరేష్ సీనియర్ క్రీడాకారుడు సాయి శేఖర్ రెడ్డి, సంస్థ సభ్యులు సునీల్, లోకేష్ మమాకర్, భార్గవ్, భరత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అభిమాని కోనంగి సుబ్రహ్మణ్యం భౌతికకాయానికి పులివర్తి సుధారెడ్డి నివాళి



పాకాల, జూలై 11, మనం న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం చెన్నుగారి పల్లి పంచాయతీ మనిపిరెడ్డి పల్లి గ్రామకమిటి అధ్యక్షుడు గోపి చిన్నాన్న కొనంగి సుబ్రమణ్యం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన అంత్య క్రియలకు తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి హాజరయ్యారు. సుబ్రమణ్యం భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు సంఘీభావం

పాకాల,జూలై 11, మనం న్యూస్: యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2 వేల కిలోమీటర్లు పూర్తయింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పాకాలలో సంఘీభావ యాత్ర చేపట్టారు. ఈ యాత్రలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులకు పూర్తి చేసేందుకు రైతులు సహకరించండి

- జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు



శాంతిపురం, జూలై 11, మనం న్యూస్: మంగళవా రం జిల్లా జాయింట్ కలెక్టర్ శాంతిపురం మండల సచివాలయం నందు మండలంలో కుప్పం బ్రాంచ్ కెనాల్ సంబంధించిన రైతులు సహకరించాలని సంబంధించి నష్ట పరిహారం పొందడంలో పెండింగ్‌లో ఉన్న రైతులతో జెసి సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టి కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న దనన్నారు. ఇందులో భాగంగా భూసేకరణలో నష్టపరిహారం పొందడంలో పెండింగ్ లో ఉన్న రైతులకు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సకాలంలో నష్టప రిహారం చెల్లించేందుకు చర్యలు చేపడతామని రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులను పూర్తి చేసేందుకు రైతులు సహకరిం చాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.జిల్లా జాయింట్ కలెక్టర్ రైతుల సంప్ర దింపుల అనంతరం రైతులందరూ ఆమోదం తెలపడం జరిగింది. ఈ సమావేశంలో కుప్పం ఆర్డీఓ శివయ్య, హెచ్ఎన్ ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సందీప్, శాంతిపురం, మండల తహ సీల్దార్ నరసిం హులు, ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి మరియు సం బంధిత అధికారులు రైతులు పాల్గొన్నారు.

## నైనారు శ్రీనివాసులకు ఘనసత్కారం



తిరుపతి, జూన్ 11, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి పరిరక్షణ సంస్థ డైరెక్టర్ గా ఇటీవల బాధ్యతల స్వీకరించిన నైనారు శ్రీనివాసులు కు పలువురు వైకాపా నాయకులు, మాజీ కౌన్సిలర్లు, అభిమానులు స్నేహితులు ఘనంగా సత్కరించారు. రైల్వే స్టేషన్ సమీపంలోని గురు లక్ష్మి హోటల్లో మంగళవారం నైనారు శ్రీనివా సుల కు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛము అందించి అభినందనలు తెలిపారు. రాష్ట్ర డైరెక్టర్‌గా అటవీ అభివృద్ధి పర్యటన కు కృషి చేయాల ని ఈ సందర్భంగా వారు కోరారు. తిరుపతి, చిత్తూరు జిల్లాలో ఎ ర్రచందనం పరిరక్షణకు, అటవీ శాఖలో ఉద్యోగ కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో నాగలా పురం మునిశంకర్ మిత్ర బృందం దామా షణ్ముగం, జంగం నీలకం ఠ, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, క్రీడాకారుడు యుగంధర్, ఎన్ ఆర్ సురేష్, నారాయణ ,నవీన్ తదితరులు పాల్గొని సత్కరించారు.

## రాళ్ళబుదుగూరులో జగనన్న సురక్ష కార్యక్రమం



శాంతిపురం, జూలై 11, మనం న్యూస్: జగనన్న సురక్ష కార్యక్రమం భాగంగా మండలంలో మంగళవారం రాళ్ళబుదుగూరు గ్రామ సచి వాలయంలో అధికారులు నేతలు చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న సురక్షా కార్యక్రమంలో భాగంగా 11 రకాల సేవలకు సంబంధించి ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా ధ్రువపత్రాలు అందిం చనుంది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా మండల ఎంపీపీకే వసుంధర కోదండ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా జగనన్న సురక్ష కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రస్తుతం తమ చెంతకే అన్ని ధ్రువపత్రాలు అందేలా జగనన్న ప్రభుత్వం చర్యలు చేపట్టడం గర్వించదగ్గ విషయమన్నారు.మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఏ కష్టం రానివ్వకుండా కంటికి రెప్పలా చూసుకొనే ముఖ్యమంత్రి ఉండడం మన పూర్వజన్మ సుకృతం అన్నారు. మండల కో ఆప్షన్ నిసార్ మాట్లాడుతూ జగనన్న చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైసిపి పార్టీకు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉచిత సేవలకు గాను మొత్తంగా 702 మంది నుండి దరఖాస్తులు తీసుకోగా ఈరోజు కార్యక్రమంలో 564 సర్టిఫికెట్లను ప్రజలకు మంజూరు చేశామని గ్రామ సర్పంచ్ లక్ష్మీ మురుగేష్ తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి ప్రత్యేక అధికారి రమణారెడ్డి, ఎంపీడీవో ఏఎస్ హేమామాలిని, సర్పంచ్ లక్ష్మీ మురుగేశ్, వైస్ ప్రెసిడెంట్ వెంకటరమణ, రమేష్,రాష్ట్ర వివిధ కార్పొ రేషన్ డైరెక్టర్ లు, పలువురు ముఖ్య నాయకులు, పంచాయతీ కార్యదర్శి సి.వనిత, వీఆర్వో రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది స్థానిక నేతలు, ప్రజ లు పాల్గొన్నారు.

## పదవీకాలం పొడిగింపు.. చట్టవిరుద్ధం

న్యూఢిల్లీ, జూలై 11 : ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ చీఫ్ సంజ య్ కుమార్ మిశ్రా పదవీకాలం పొడగింపుపై సుప్రీం కోర్టు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ మేరకు పొడిగింపు చట్ట విరుద్ధమని ప్రకటిస్తూనే.. జులై 31వ తేదీ వరకు ఆయన పదవి లో కొనసాగవచ్చని మంగళవారం కేంద్రానికి తెలిపింది. ఆర్థిక నేరాలపై దర్యాప్తు చేసే ఈ జాతీయ సంస్థ చీఫ్ బాధ్యతలను 2018 నవంబర్లో ఎస్కే మిశ్రా చేపట్టారు. అయితే రెండేళ్లకే ఆయన వయోపరిమితి రిత్యా(60 ఏళ్ల) రిటైర్ కావాల్సి ఉంది. కానీ, కేంద్రం మాత్రం రకరకాల సవరణలు, ప్రత్యేక ఆదేశాలతో ఆయన పదవీ కాలాన్ని మూడుసార్లు పొడిగించింది. ఈ క్రమంలో రాజకీయ దుమారం చెలరేగగా.. మధ్యలో సుప్రీం కోర్టు సైతం అభ్యంతరం వ్యక్తం చేసింది. అయినప్పటికీ కేంద్రం మాత్రం ఆర్డినెన్స్ వంకతో ఆయన పదవీ కాలాన్ని పొడగిస్తూ వస్తోంది. ఈ క్రమంలో ఇవాళ జరిగిన విచారణ సందర్భంగా సుప్రీం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

# కళాశాల ప్రైవేట్ వ్యక్తులదా.. ప్రభుత్వానిదా..?

- జనసేన పార్టీ లో మండిపడ్డ రాందాస్ చౌదరి



మదనపల్లి, జూలై 11 (మనం న్యూస్) : మదనపల్లి పట్టణంలో ఉన్నటువంటిబి.టి కళాశాలను ప్రభుత్వ పరం చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం లెక్చరర్ల భర్తీలో ఎందుకు బిటీ కళాశాల పేరు కనబరచలేదో ప్రజలకు తెలియజేయాలి జనసేన రాయలసీమ కన్వీనర్ రాందాస్ చౌదరి మరియు బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ బి.టి కళాశాలను ప్రభుత్వ పరం చేశామని చెప్పడమే కాకుండా యూనివర్సిటీ కూడా చేశామని చెప్పుకున్నటువంటి వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీ మిథున్ రెడ్డి మరియు ఎమ్మెల్యే నవాజ్ భాషలు మరి ఈరోజు ప్రభుత్వం కనబరిచిన లెక్చరర్ల భర్తీలలో ఎక్కడ కూడా బి.టి కళాశాల పేరును కనపరచకపోవడం ఏం సమాధానం చెప్తారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై బి.టి కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డిని కలిసి వివరణ కోరగా ప్రిన్సిపాల్ ప్రభుత్వానికి నివేదిక పంపినప్పటికీ ప్రభుత్వం భర్తీ చేయలేదని చెప్పడం జరిగింది దానికి సంబంధించిన పత్రాలు కూడా రాందాస్ చౌదరి మరియు బందెల గౌతం కుమార్ లకు అందజేయడం జరిగింది.ప్రిన్సిపాల్ ప్రభుత్వానికి నివేదిక పంపితే మరి ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా బి.టి కళాశాలలో ని పోస్టులను భర్తీ చేయలేదని అడుగగా టెక్నికల్ ప్రాబ్లమ్ అని సమాధానం ఇవ్వడంతో పిల్లల భవిష్యత్తుని టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల నాశనం చేస్తారా అని నాయకులు అక్కడ నుండి వాకౌట్ చేసి బి.టి కళాశాల గేటు ఎదుట నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బి.టి కళాశాలను ప్రభుత్వ పరం చేశామని చెప్పి యూనివర్సిటీ చేశామని చెప్పి సంబరాలు చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు లెక్చరర్లను భర్తీ చేయకుండా ఇక్కడ అడ్మిషన్లు జరగకుండా బిటి కళాశాల మూతపడేటట్టు చేసి పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. బి.టి కళాశాలలో లెక్చరులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని దీనికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ మరియు నాయకుల తీరు పెళ్లి కాకుండానే పిల్లలకు బారసాలు చేసినట్టు ప్రభుత్వం పరం కాకుండానే యూనివర్సిటీ కాకుండానే వారు ఏదో చేసేసినట్టు సంబరాలు చేసి మదనపల్లి ప్రజలను తప్పుదోవ పట్టించారని తెలియజేశారు.కళాశాలలో లెక్చరర్లను అపాయింట్ చేయకపోవడం వలన క్రమేణా అడ్మిషన్లు తగ్గి బి.టి కళాశాల మూతపడే అవకాశం ఉంది గనుక ప్రభుత్వం వెంటనే స్పందించి బి.టి కళాశాలలో లెక్చరర్లు నియమించి అడ్మిషన్లు పెంచి బి.టి కళాశాల అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణీత సమయంలో ఈ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జంగాల శివరాం, బిఎస్పి నాయకులు రమణ, శ్రీనాథ్, బాలాజీ, శివ, మహేష్, సురేంద్ర , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# కుష్టు వ్యాధిగ్రస్తులకు అవగాహన

- ఎంసిఆర్ పాదరక్షలు పంపిణీ





చంద్రగిరి, జూలై 11, మనం న్యూస్ : మండల పరిధిలోని గంగుడుపల్లి, శానంబట్ల, చంద్రగిరి(4) సచివాలయంలో కుష్టు వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పిస్తూ, ఎంసిఆర్ కంపెనీ చెందిన పాదరక్షలు కొటాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక పంపిణీ చేశారు. పంచా యితీలో ప్రతి ఇంట్లో సర్వే చేసి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ పూర్వ కాలం నుంచి మాన వులను పట్టిపీడిస్తున్న రకరకాల వ్యాధుల్లో ఇది ఒకటి. గతంలో దీనిని భయంకరమైన వ్యాధిగా పరిగణించారు. ఈ వ్యాధి సోకిన వారిలో నాడి వ్యవస్థ పై ముందుగా దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఆ తర్వాత చేతులు, కాళ్ల పై దీని ప్రభావము ఎక్కువగా ఉంటుంది. ముందు జాగ్రత్తలు పాటిస్తే ఈ వ్యాధిని పూర్తిగా తగ్గించవచ్చు. లక్షణాలుశరీరముపై పాలిపోయిన లేదా రాగి రంగు మచ్చలు ఉన్నప్పుడు,ఆ మచ్చలపై స్పర్శ జ్ఞానము లేనపుడు మరియు నొప్పి తెలియనపుడు, శరీరమందు ముఖ్యం గా పాదములు, చేతులు, వ్రేళ్లు తిమ్మెరలు ఉన్న ప్పుడు, చర్మం దళసరిగా ఉన్నప్పుడు ఈ వ్యాధి గా అనుమానించవచ్చు. కుష్టువ్యాధి సూక్ష్మ క్రిముల వల్ల వస్తుంది. ఇది మైక్రో బాక్టీరియల్ ద్వారా సంక్రమించు ఒక అంటు వ్యాధి.హాన్సెన్ వ్యాధి గా కూడా దీనిని పిలుస్తారు. కుష్టు వ్యాధి, మైకోబాక్టీరియం లెప్రే మరియు మైకోబాక్టీరియం లెప్రోమటోసిస్ బాక్టీరియా వలన కలిగే దీర్ఘకాలిక వ్యాధి.ఈ వ్యాధి ప్రారంభంలో, ఎటువంటి అంటు వ్యాధి లక్షణాలను బయట పడకుండా దాదాపు 5 నుండి 10 సంవత్సరాల వరకు ఉంటుంది. శరీరంలో వ్యాధి లక్షణాలు పెరగడం వల్ల నరాలు బలహీనంగా మారడం, చర్మం మరియు కళ్ళు వాటి ప్రభావాన్ని కోల్పోతాయి. ఈ మార్పుల వల్ల నొప్పి తెలుసుకునే సామర్థ్యం కోల్పోవడం, గాయాల కారణంగా శరీర భాగాలు పూర్తిగా దెబ్బతింటాయి.శరీరం బలహీన పడుతూ క్రమక్రమంగా చూపు తగ్గుతుంది. ఈ వ్యాధి వయసు, లింగ బేధం లేకుండా ఎవరికైనా రావొచ్చునన్ని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుబాబు, సుబ్బారామిరెడ్డి, ఎస్ వి రమణ సి ఈశ్వరయ్య, ఏఎన్ఎంఎస్, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ సర్కార్‌కు చుక్కెదురు

న్యూఢిల్లీ, జూలై 11 (మనం న్యూస్): సుప్రీంకోర్టులో జగన్ సర్కార్ కు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. అమరావతిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అత్యవసరంగా విచారణ చేపట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనలను సుప్రీం ధర్మాసనం తోసి పుచ్చింది. అమరావతి రాజధానిపై దాఖలైన పిటిషన్ల విచారణ ఈ ఏడాది డిసెంబర్‌కు వాయిదా వేసింది. ఆ లోపు ఈకేసు విచారణ సాధ్యం కాదని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. కేసు అత్యవసరంగా విచారణ చేపట్టాలని ఏపీ ప్రభుత్వం తరఫున మాజీ అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ కోరారు. అత్యవసరంగా విచారణ సాధ్యం కాదని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం తేల్చి చెప్పింది. ఆగస్ట్ నుంచి నవంబర్ వరకూ రాజ్యాంగ ధర్మాసనాలు ఉన్నందున అత్యవసర విచారణ సాధ్యపడదని స్పష్టం చేసింది. అమరావతి కేసుపై వాదనలు వినిపించేందుకు 3 గంటల సమయం కావాలని సీనియర్ న్యాయవాది కేకే వేణుగోపాల్ కోరారు. అయితే ప్రతివాదులందరికీ నోటీసులు పంపే ప్రక్రియ పూర్తయిందా అని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రతివాదుల్లో ఇద్దరు చనిపోయారని అమరావతి రైతుల తరపు న్యాయవాదులు వెల్లడించారు. చనిపోయినవారిని జాబితా నుంచి తొలగించాలని ఏపీ ప్రభుత్వం కోరింది. చనిపోయినవారిని జాబితా నుంచి తొలగించినట్టయితే మిగిలిన అందరికీ నోటీసులు అందినట్టేనని వెల్లడించింది. ఇంకా మరికొందరికి నోటీసులు అందలేదని అమరావతి రైతుల తరపు న్యాయవాదులు చెప్పారు. నోటీసులు అందని ప్రతివాదులందరికీ నోటీసులు పంపాలని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ అప్పీల్‌ను లీడ్ మ్యాటర్‌గా పరిగణిస్తూ తదుపరి విచారణను ఈ ఏడాది డిసెంబర్‌కు వాయిదా వేసింది. అమరావతిపై తదుపరి చట్టాలు చేయడానికి వీల్లేదని హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చి రిట్ ఆఫ్ మాండమస్ ప్రకటించింది. అయితే చట్టాలు చేయడానికి వీల్లేదని ప్రకటించడం.. తమ అధికారాల్లో జోక్యం చేసుకోవడమేనని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది. అయితే హైకోర్టు తీర్పు వచ్చిన వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించలేదు.ఆరు నెలల ఆలస్యంగా సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసింది. వేగంగా విచారణ చేయాలని పదే పదే ఏపీ ప్రభుత్వ లాయర్లు సుప్రంకోర్టును కోరారు. అయితే విచారణ అంతకంటే ఎక్కువగా ఆలస్యమవుతోంది. గతంలోనే జూలైకు వాయిదా పడటంతో ఏపీ ప్రభుత్వానికి నిరాశ ఎదురయింది. తీర్పుపై స్టే వస్తే రాజధానిని విశాఖకు మార్చాలని సీఎం జగన్ అనుకున్నారు. కానీ ఇప్పుడు విచారణ కూడా జరగకుండా డిసెంబర్‌కు వాయిదా పడింది. అంతకు ముందే కేంద్రం దాఖలు చేసిన అమరావతి విభజన చట్టం ప్రకారమే ఏర్పడిందంటూ అఫిడవిట్ దాఖలు చేసింది కేంద్ర ప్రభుత్వం. మూడు రాజధానుల గురించి తమకు తెలియదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది.

## 17,18 తేదీల్లో విపక్ష పార్టీల భేటీ

న్యూఢిల్లీ, జూలై 11 : కేంద్రంలో అధికార బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు పావులు కదుపుతున్నాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై బీజేపీని ఓడించాలని కంకణం కట్టుకున్నాయి. ఈ క్రమంలో దాదాపు 20 ప్రతిపక్ష పార్టీల అధినేతలు ఇప్పటికే ఒకసారి సమావేశమయ్యారు. జూన్ 23న బీహార్ రాజధాని పట్నాలో జరిగిన ఈ సమావేశంలో నేతలంతా బీజేపీని ఓడించడానికి అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. అందుకు కొనసాగింపుగా ఈ నెల 17, 18 తేదీల్లో మరోసారి ప్రతిపక్ష పార్టీలన్నీ కర్ణాటక రాజధాని బెంగళూరులో సమావేశం కాబోతున్నాయి. ఈ మేరకు కలిసి వచ్చే అన్ని ప్రతిపక్ష పార్టీలకు కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆహ్వానాలు పంపించారు. ఈ నెల 17న సాయంత్రం 6 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని, సమావేశం అనంతరం రాత్రికి డిన్నర్ ఉంటుందని ఆయన చెప్పారు. రాత్రికి నేతలంతా బెంగళూరులోనే విశ్రాంతి తీసుకుంటారని, ఆ తర్వాత ఈ నెల 18న ఉదయం 11 గంటలకు మరోసారి సమావేశమవుతారని మల్లికార్జున్ ఖర్గే వెల్లడించారు. ఇదిలావుంటే ఈ సమావేశానికి మల్లికార్జున్ ఖర్గే పార్టీ గౌరవాధ్యక్షురాలు సోనియాగాంధీని కూడా ఆహ్వానించారని, ఆమె సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసిందని, కాంగ్రెస్ సీనియర్ నేత కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చెప్పారు.

## తృణమూల్ విజయం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న సీపీఎం కేవలం ఇప్పటి వరకు 1,056 గ్రామపంచాయతీ సీట్లలో నే గెలుపొందింది. కాంగ్రెస్ 783 సీట్లను కైవసం చేసుకుంది. ఇండిపెండెంట్లు 854 స్థానాల్లో గెలుపొందారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా 339 కౌంటింగ్ కేంద్రాల్లో భారీ భద్రత నడుమ ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. మొత్తం 3,317 గ్రామపంచాయతీల్లో 1,783 పంచాయతీల్లో టీఎంసీ లీడింగ్ లో ఉంది. బీజేపీ 262 గ్రామపంచాయతీల్లో, కాంగ్రెస్ 137 పంచాయతీల్లో, లెఫ్ట్ 112 పంచాయతీల్లో లీడింగ్‌లో ఉంది. మొత్తం 341 పంచాయతీ సమితిల్లో 28 సమితిల్లో టీఎంసీ లీడింగ్‌లో ఉంది. బెంగాల్లో మొత్తం 3,317 గ్రామపంచాయతీల్లో మొత్తం 63,229 స్థానాలు ఉన్నాయి. 341 పంచాయతీ సమితీల్లో 9,730 సీట్లకు, 20 జిల్లా పరిషత్తుల్లో 928 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో భారీగా హింస చెలరేగింది. బీజేపీ, టీఎంసీతో పాటు పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు చనిపోయారు. ఎన్నికల హింసలో 21 మంది మరణించారు. ఎన్నికల బూత్‌లను ఆక్రమించడంతో పాటు కొన్ని జిల్లాల్లో బాలెట్ బాక్సుల్ని ఎత్తుకెళ్లారు. పశ్చిమ బెంగాల్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాషాయ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పెద్దసంఖ్యలో గ్రామ పంచాయతీ సీట్లను పాలక టీఎంసీ కైవసం చేసుకుంటోంది.

## వరుణ బీభత్సం

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడుతున్నాయి. దీంతో చందర్తాల్, పాగల్ నల్లా, లాహౌల్, స్పితి సహా పలు ప్రాంతాల్లో సుమారు 500 మంది పర్యాటకులు చిక్కుకుపోయారు. ఇక ఉనా జిల్లాలోని మురికివాడను వరదలు ముంచెత్తాయి. అందులో చిక్కుకుపోయిన 515 మంది కార్మికులను నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సురక్షితంగా రక్షించారు. మరోవైపు రాష్ట్రంలోని తాజా పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖ్ ప్రజలకు సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరాను పునరుద్ధరించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. వరదల కారణంగా చిక్కుకుపోయిన పర్యాటకులు సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితి అదుపులోనే ఉందని.. ప్రతి జిల్లాలోనూ మంత్రులు ఉంటూ అక్కడి పరిస్థితిని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో సమాయక చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. 'రాష్ట్రంలో ఇప్పటి వరకు రోడ్డు ప్రమాదాలు వంటి కారణాల వల్ల 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదల కారణంగా ప్రాణనష్టం అంత ఎక్కువగా లేదు. ప్రధాన రహదారులు, లింక్ రోడ్లతో సహా 1,300 రోడ్లు దెబ్బతిన్నాయి. రాబోయే రెండు రోజులు అలర్ట్‌గా ఉండాలి' అని రాష్ట్ర రెవెన్యూ మంత్రి జగత్ సింగ్ నేగి అన్నారు.హిమాచల్‌లో వరుణుడు బీభత్సం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఆ రాష్ట్రంలోని సోలన్ జిల్లాలో ఉన్న టూరిస్టు కేంద్రం పార్వానులో వరద నీరు ముంచెత్తింది. ఎత్తు ప్రదేశాల నుంచి మట్టి బురద కొట్టుకువస్తోంది. అయితే ఆ బురద ధాటికి రోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనాలు కొట్టుకుపోతున్నాయి. బిల్డింగ్‌ల మధ్య నుంచి ప్రవహిస్తున్న ఆ బురదలో.. కార్లు, చిన్నపాటి ట్రక్కులు కొట్టుకుపోయాయి. బిల్డింగ్ బాల్కనీల నుంచి అరుపులు, కేకలు పెడుతూ జనం బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. తమ వద్ద ఉన్న మొబైల్స్‌తో ఆ వరద ప్రవాహాన్ని చిత్రీకరిస్తున్నారు. తాజాగా తీసిన ఓ వీడియో వైరల్ అవుతోంది. హిమాచల్‌ప్రదేశ్‌లో కురుస్తున్న వర్షాల వల్ల అక్కడ పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంది. భీకరమైన వరదల వల్ల టూరిస్టు ప్రాంతాలన్నీ అయోమయంగా తయారయ్యాయి. ఆ రాష్ట్రంలోని టూరిస్టు కేంద్రాలు అయిన కులు, మనాలీలో తెలుగు విద్యార్థులు చిక్కుకున్నారు. అక్కడ స్టూడెంట్స్ చిక్కుకున్నట్లు తమకు సమాచారం అందినట్లు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. ఆయన తన ట్విట్టర్‌లో ఈ విషయాన్ని చెప్పారు.

## జిల్లేడుపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం



బంగారుపాలెం, జూలై 11, మనం న్యూస్: చిత్తూరు జిల్లా, బంగా రుపాళ్యం మండలం, జిల్లేడుపల్లి గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వంలో అన్ని పథకాలు ప్రజలకు అందే విధంగా చేకూర్చుతున్నారని, ఏ ప్రభుత్వం చేయని రీతిలో జగనన్న ప్రభుత్వం నవరత్నాలతో కూడిన సంక్షేమ పథకాలు అందరికీ అందజేస్తుందని తెలిపారు. బంగారుపాళ్యం మండల తాసిల్దార్ బెన్ రాజ్ మాట్లాడుతూ, 466 మంది ఆన్లైన్‌లో అప్లైచేయగా, 335 మందికి మంగళవారం సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, ఎమ్మార్వో బెన్రాజ్, డిటి ఇబ్రహీం, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి బంగారు పాల్యం అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ నాగరాజురావు, జిల్లా బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు లక్ష్మీ ప్రసన్న కుమార్, జిల్లా యువత ఉపాధ్య క్షులు కొత్తపల్లి మహేంద్ర, మండల బీసి సెల్ అధ్యక్షులు డాబా దొర స్వామి, వెలుతురు చేను సర్పంచ్ సుబ్రహ్మణ్యం, స్థానిక ఎంపీటీసీ శంకర్ రెడ్డి, సర్పంచి భారతమ్మ, కన్వీనర్ భాను ప్రకాష్ రెడ్డి, జ్యోతి రెడ్డి, శిల్ప, నాయకులు అశోక్ రెడ్డి, శంకర్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, త్యాగరాజ రెడ్డి, సచివాలయం ఏఎన్ఎం.ఇ. రేవతి, సిహెచ్ఓ దివ్య, ఆశ వర్కర్స్ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది.

## సంక్షేమ విద్యా సహాయకులకు విద్యావ్యవస్థలో ముఖ్య పాత్ర ఉంది

- ఎంఇఓ బాబ్జి



పాకాల, జూలై 11, మనం న్యూస్: గ్రామ సచివాలయంలో పని చేస్తున్న సంక్షేమవిద్యా సహాయకులు విద్యావ్యవస్థలో ముఖ్య పాత్ర ఉందని పాకాల మండలం ఎంఇఓ బాబ్జి అన్నారు. మంగళవారం ఎంపిడిఓఆఫీస్ నందు ఎంపిడిఓ పి.ప్ర భాకర్ అధ్యక్షతన వారితో సమావేశం నిర్వహించారు. ఎంఇఓ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్‌లను విద్యా వ్యవస్థ నందు కలుపుకొని పోయే ఆలోచన ప్రభుత్వంకు ఉందన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం వారిని తల్లిదండ్రుల కమిటీ సమావే శాల్లో, జగనన్నవిద్యా కానుక, జగనన్న గోరుముద్ద, నాడు నేడు వాటిలో భాగస్వామ్యం చేసిందని పేర్కొన్నారు. ఎంపిడిఓ మా ట్లాడుతూ ప్రతి పాఠశాలకు వెళ్లి అక్కడ అమలౌతున్న వాటిని పరిశీలించి యాప్ నందు అప్లోడ్ చేయాలన్నారు. వాలంటీర్లు వారి పరిధిలో బడికి వెళ్లే ప్రతిపిల్లవాని వివరాలు సేకరించాలని అన్నారు.ఎవరైనా బడికి పోకుండా ఉంటే వారి తల్లిదండ్రులతో మాట్లాడి బడికి పంపే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో మండలానికి చెందిన 18 మంది వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## తీగల వంతెనకు బదులుగా బ్రిడ్జి కం బ్యారేజీని నిర్మించాలి



ఎమ్మిగనూరు, జులై 11, మనం న్యూస్ : రాయలసీమ స్టీరింగ్ కమిటీ మరియు రాయలసీమ అభ్యుదయ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్లో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ సభ్యులు కష్ణ ఖాజా బతకన్నా అనీఫ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాయలసీమపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎందుకు పనికిరాని తీగల వంతెన సంగమేశ్వరం దగ్గర నిర్మాణం చేపట్టడం విడ్డూరమని అది కేవలం సినిమా వాళ్లకి తప్ప రాయలసీమ రైతులకు గాని అటు తెలంగాణ రైతులకు గాని ఎటువంటి ఉపయోగం లేదని అన్నారు. అలాగే కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుతో రాయలసీమ ఎడారిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కష్ణానది యాజమాన్య బోర్డ్ ను కర్నూల్‌లో ఏర్పాటు చేసి రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు నబి సబ్ వెంకటేష్ వీరేష్ రవీంద్ర రాజు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు తమ్ముళ్ల సంబరాలు

- బస్సు యాత్రలో తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు
- తెలుగుదేశం పార్టీపై వీస్తున్న రుతుపవనాలు
- భారీ మెజార్టీతో గెలుపొందే ముక్తి మా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే : శివానందరెడ్డి





నందికొట్కూరు, జూపాడు బంగ్లా , జులై 12 (మనం న్యూస్) : నందికొట్కూరు నియోజకవర్గం లోని తెలుగు తమ్ముళ్ల బస్సు యాత్ర సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గంలోని అల్లూరు గ్రామానికి తరలిరావడం ప్రతి ఒక్కరికి పండగ వాతావరణంలా తలపించింది. మంగళవారం నాడు సుమారు 10 గంటల సమయంలో నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి స్వా గ్రామము నుండి తెలుగుదేశం పార్టీ నిర్వహించే బస్సు యాత్రకు తెలుగు తమ్ముళ్లు తండోపతండాలుగా హాజరవ్వడం చూస్తుంటే తమ్మి విని ఎరగని రీతిలో రావడం.. తెలుగు తమ్ముళ్ల సంతోషానికి తావు లేకుండా అయిపోయింది. సుమారు 11 గంటల సమయంలో అల్లూరు గ్రామం నుండి బస్సు యాత్ర భాజా భజంత్రీలు. మంగళ వాయిద్యాలతో. పుల వర్షం మధ్య సాగిన బస్సు యాత్ర అడుగడుగునా ప్రజలు స్వాగతం పలుకుతూ నందికొట్కూరు పట్టణానికి చేరుకున్నారు. నందికొట్కూరు పట్టణంలోని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం నందికొట్కూరు పటేల్ సెంటర్కు చేరుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ కేక్ కట్ చేసి బస్సు యాత్ర సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. అక్కడినుండి మండ్లం. తంగడంచ. జూపాడు బంగ్లా చేరుకున్న బస్సు యాత్ర తరలి వచ్చిన వందలాది మంది తెలుగు తమ్ముళ్ల సంబరాలు చూస్తుంటే రేపు రాబోవు 2024 తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని వారి సంబరాలు కానీ విని ఎరగని రీతిలో గంతులు వేసుకుంటూ ముందుకు సాగారు. జూపాడు బంగ్లా పోలీస్ స్టేషన్ ఎదురుగా భోజనం విరామం తర్వాత విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆత్మకూరు నందికొట్కూరు నియోజకవర్గాల ప్రత్యేక పర్యవేక్షణ అధికారి దేవేళ్ళ మురళి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రెవెన్యూ పోలీసు వ్యవస్థ ఎంతో ఇబ్బందులకు గురవుతుందని ముఖ్యంగా చెప్పాలంటే వాళ్ళ వాలేంటర్ వ్యవస్థ ద్వారా నిరుపేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా అసహనం వ్యక్తం చేశారు.. నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి శివానందరెడ్డి. గౌరీ వెంకటరెడ్డి సారథ్యంలో ఇంత పెద్దగా బస్సు యాత్ర జరగడం సంతోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాండ్ర శివానందరెడ్డి 9 నెలలోనే ముచ్చుమరి ఎత్తిపోతల పథకాన్ని పనులు పూర్తి చేసి రైతన్నలకు ఉపచెప్పిన ఘనత మన చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర కన్న విరిగిన కనువిని ఎరగని రీతిలో 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు ప్రతి నియోజకవర్గంలో కూడా తెలుగు తమ్ముళ్లు పాదయాత్రలు చేస్తున్నారు. నందికొట్కూరు నియోజకవర్గం లో ఉన్నటువంటి అధ్యక్షులకు. కార్యదర్శులకు. ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు నియోజవర్గంలో వైసీపీ నాయకుల ఆగడాలు మితి మిరి పోతున్నాయని. భూకబ్జాలు. దౌర్జన్యాలకు రోజురోజుకు ఎక్కువ అన్నారు ఏది ఏమైనప్పటికీ కూడా చంద్రబాబు నాయుడు సారథ్యంలో తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందడం జరుగుతుందన్నారు. ఇప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేద పిల్లలకు కడుపు కొట్టి రోజుకు ఒక పద్ధతి ప్రకారం అమ్మ ఒడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అక్కడ బటన్ నొక్కి.. ఇక్కడ బటన్ తో డబ్బులు గుంజడమే ఈ జగన్మోహన్ రెడ్డికి తెలుసు అని ఎద్దేవా చేశారు.. ఈ కార్యక్రమానికి గిరీశ్వర్ రెడ్డి. మహేష్ నాయుడు.మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి. కడియం వెంకటేశ్వర్లు. ఖాతా రమేష్ రెడ్డి. షకీలా అహ్మద్. పుల్లన్న యాదవ్. ఓబుల్ రెడ్డి. పలుచాని జనార్దన్ రెడ్డి. లాయర్ జాకిర్ వుశేన్. సంపత్ కుమార్ యాదవ్. బొల్లెద్దుల రాజన్న. మూర్వకోండ నరసింహ. నాగరాజు.డీలర్ కర్ణ. జూపాడు బంగ్లా మాజీ సర్పంచ్ సుధాకర్. బంతి పూల బాబు. కుర్వ రవి. తంగడంచ మాజీ సర్పంచ్ పిక్కిలి శ్రీనివాసులు. మసాలా కాజా. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందికోట నియోజకవర్గంలోని గ్రామ గ్రామం నుండి పాల్గొన్నారు. కార్యక్రమానికి నందికొట్కూరు సిఐ విజయ్ భాస్కర్. ఎస్సైలు వెంకట రమణ. సుబ్బయ్య. ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి అవాంఛనీయ ఘటన జరగకుండా చర్యలు చేపట్టారు.

## అభివృద్ధిలో శూన్యం

- ప్రజాశక్తి రౌండ్ టేబుల్ సమావేశం




ఎమ్మిగనూరు, జులై 11, మనం న్యూస్ : నియోజకవర్గం అభివద్ధికి ఆమడ దూరంలో ఉందని, ప్రస్తుత పాలకులు ఏమాత్రం కషి చేయడం లేదని టిడిపి నేతలు పేర్కొన్నారు. ప్రజాశక్తి దినపత్రిక 43 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తి జిల్లా ఇంఛార్జి నరసింహ, డివిజన్ ఇంచార్జ్ యం.రంగయ్య, నియోజకవర్గ రిపోర్టర్ దేవేంద్ర మూర్తి ఆధ్వర్యంలో మంగళ వారం స్థానిక వైష్ణవి కళాశాల యందు ఏర్పాటుచేసిన నియోజకవర్గ సమగ్ర అభివద్ధిపై రౌండ్ టేబుల్ సమావేశానికి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నేతలు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆం.ప్ర.రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి డిపి నేతలు మాట్లాడుతూ నియోజకవర్గం నుండి దామోదరం సంజీ వయ్య, కోట్ల విజయభాస్కర రెడ్డిలు ప్రాతినిధ్యం వహించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా సేవలు అందించారని, పరిశ్రమల చేనేత పితామహుడు పద్మశ్రీ మాచాని సోమప్ప నడియాడిన నేలని తెలిపారు నియోజకవర్గంనకు జీవ నాడి అయిన ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం ఎల్.ఎల్.సి అండర్ గ్రౌండ్ పైప్ లైన్, గుండ్రేవుల ప్రాజెక్టుల పనులను ప్రారంభించేలా పార్టీలకతీతంగా జగన్ సర్కారుపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. చేనేతలకు ఉపాధి కల్పించేలా టెక్స్ టైల్స్ పార్క్ ను ఏర్పాటు చేయాలని, చర్మకారులను ఆదుకునేందుకు లెదర్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బనవాసి దగ్గర ఉన్న ఫారెస్ట్ భూముల్లో అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కళాశాలలను నిర్మిం చాలని కోరారు. పట్టణానికి రింగ్ రోడ్డుతో పాటు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను నిర్మించాలని కోరారు పట్టణంలో సోమప్ప సర్కిల్ చుట్టూ మెరుపు తీగల లైట్లు చేయడం కాదు శివారు ప్రాంతాలలో మురికివాడలలో రోడ్లు డ్రైనేజీలు నీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యాలు కల్పించాలన్నారు ఫ్లోరైడ్ గ్రామాలను గుర్తించి మంచినీటి సౌకర్యంను పైపులైన్లు ద్వారా అందించాలని తెలిపారు నందవరం మండలంలో ఉన్న ఎత్తిపోతల పథకాలను అన్నింటిని వాడుక లోకి తీసుకురావాలని కోరారు. టిడిపి అధికా రంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గ సమగ్ర అభివద్ధిపై ప్రతిపా దనలను కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ద్వారా చంద్రబాబు దష్టికి తీసుకెళ్లి అమలుకు కషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి ఎం, సిపిఐ, వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు నేతలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



ఎమ్మిగనూరు, జులై 11, మనం న్యూస్ : పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు ప 23వ వార్డులో నాల్గవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని మారోమారు ఆశీర్వదించాలని సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక 23వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం వారికి అందిస్తున్న పథకాలను వాటి ద్వారా పొందిన లబ్దిని వివరించారు వార్డు పరిధిలోని కొన్ని వీధుల్లో సీసీ రోడ్లు డ్రైనేజీలు తదితర సౌకర్యాలు కావాలని ఆయన దష్టికి ప్రజలు తీసుకొచ్చారు. పై సమస్యలు వేంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆయన ఆదేశించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం జగనన్న సచివాలయ వలంటీర్ వ్యవస్థ లను ప్రారంభించి ప్రజల గుమ్మం వద్దకే ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారన్నారు కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అందిన సమస్యలు, విన్నపాలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించారు ప్రస్తుతం అన్ని వార్డుల్లో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సహకారంతో అభివద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డులను అభివద్ధి చేయాలనే సంకల్పంతో ఒక ప్రణాళిక మేరకు సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలను చేపడుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్, పార్టీ నాయకులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇన్ ఛార్జిలు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలెంటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మూలవిరాట్ విగ్రహదాత వడ్డే చిరంజీవి

వెల్దుర్తి, జూలై 11,(మనం న్యూస్) : వెల్దుర్తి సమీపంలో నిర్మిస్తున్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మూలవిరాట్ విగ్రహాన్ని ఇప్పించేందుకు ముందుకు వచ్చిన దాత తమ్మిశెట్టి వడ్డే చిరంజీవి దాదాపు రెండు లక్షల ఖర్చుతో విగ్రహాన్ని ఇప్పిస్తున్నట్టుగురుస్వామి చెరుకులపాడు రామాంజనేయులు స్వామి తెలిపారు.కష్ణసిల రాయితో తయారు చేస్తున్న ఈ విగ్రహం ఎంతో ప్రసిద్ధిగాంచిందని తెలిపారు. విగ్రహాల తయారీలో ప్రసిద్ధిగాంచిన తమిళనాడు నుండి ఈ విగ్రహాన్ని తెప్పించడం జరుగుతుంది. గురుస్వామి చెరుకులపాడు రామాంజనేయులు స్వామివారి ఆధ్వర్యంలో ఈ విగ్రహానికి అడ్వాన్సు చెల్లించి తయారు చేయడానికి ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు.

## ఎస్పిని కలిసిన టిడిపి జిల్లా అధ్యక్షులు



కర్నూలు, జూలై 11, మనం న్యూస్ : కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి యం.యల్.సి బి.టి.నాయుడు కర్నూలు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలిస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే జిల్లా సమస్యలను ఎస్పీ ధష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది.

## దోరపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం



డోన్, జూలై 11, (మనం న్యూస్) : డోన్ మండలం దొర పల్లె గ్రామంలో గ్రామ సచివాలయం నందు జగనన్న సురక్ష ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు డోన్ వైస్ ఎంపీపీ సుభద్ర మరియు దొరపల్లె చిరంజీవి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ ఎంపీపీ కమలాపురం రేగటి. రాజశేఖరరెడ్డి రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు డోన్ జెడ్పీటీసీ రాజ్ కుమార్ డోన్ మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ రామ చంద్రుడు హాజర కావడం జరిగింది. రేగటి.రాజాశేఖర రెడ్డి మాట్లాడుతూ, జగనన్న సురక్ష 15004 గ్రామ, వార్డు సచివాలయాల్లో నెలరోజులపాటు కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో 90 శాతానికిపైగా అర్హులందరికీ పథకాలు అందుతున్న పరిస్థితి ఉందని సాంకేతిక కారణాలో, మరే ఇతర కారణాలవల్లో ఆ ఒక్క శాతం మందికూడా మిగిలిపోకూడదన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్హులకు పథకాలు మంజూరు చేస్తారని, వివిధ సర్టిఫికెట్లు జగనన్న సురక్షా కార్యక్రమంలో జారీ చేయడం జరుగుతుందన్నారు. కుల, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్లతో పాటు ఆదాయ ధ్రువీకరణ, డేట్ ఆఫ్ బర్త్, మరణ ధ్రువీకరణ, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, మ్యారేజ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్సీ), కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, వంటి 11 సర్వీసులు ఈ క్యాంపులలో ఉచితంగా అందజేయడం జరిగింది. పొరపాటున ఎక్కడైనా, ఎవరైనా పథకాలు పొందకుండా మిగిలిపోయి ఉంటే వారికి కూడా మంచి చేసే కార్యక్రమే జగనన్నా సురక్షాబి కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ తాసిల్దార్ విద్యాసాగర్ ఈవోఆర్డి వరప్రసాద్ రావు సీనియర్ అసిస్టెంట్ సుదీర్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ ఈ సతీష్ హౌసింగ్ డిపార్ట్మెంట్ సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు,గహ సారథులు డోన్ డిప్యూటీ తాసిల్దార్ మధు దొరపల్లె గంగాదేవి ఉప సర్పంచ్ సిద్దయ్య. మధు సుధాకర్ రామంజి రంగడు నాగన్న శ్రీనివాసులు. రాజేంద్రప్రసాద్,దేవేంద్ మధు జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర, యూత్ ప్రెసిడెంట్ .వైఎస్ఆర్సిపి.పార్టీ సోషల్ మీడియా.కో.కన్వీనర్ మరియు అధికారులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అంకితభావంతో పని చేయండి.. కాంగ్రెస్ పార్టీ వైపు జనం చూపు

కర్నూలు, జూలై 11, మనం న్యూస్ : వివిధ రాజకీయ పార్టీలతో ప్రజలు విసిగిపోయారని, అంకితభావంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ వైపు జనం చూపు పడుతుందని కర్నూల్ డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తా తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కళా వెంకట్రావు భవనంలో మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అనుబంధ సంఘాలైన జిల్లా యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ, బీసీ, ఓ బి సి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్, సేవాదళ్, డాక్టర్ సెల్, కిసాన్ సెల్, లీగల్ సెల్, ఆర్టిఐ మొదలగు పార్టీ అనుబంధ సంఘాల నాయకుల తో సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ పార్టీలో వివిధ విభాగాల్లో ఉన్న అధ్యక్షులు అంకిత భావంతో విభాగాన్ని ప్రతిష్టపరిస్తే పార్టీ అభివద్ధిలోకి వస్తుందని ఆయన తెలిపారు. పదవులు తీసుకున్నవారు అలంకారప్రాయంగా ఉంటే ప్రయోజనం ఉండదని పార్టీ మరింత బలహీనపడుతున్నారు. రాహుల్ గాంధీ పార్టీని బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల వారితో మమేకమై వారి కష్టాలను తెలుసుకొని రానున్న రోజుల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశంలో కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు పాలన సాగించాయన్నారు. ప్రధాని మోదీ ఎన్ని కేసులు బనాయించిన అదరక బెదరక ప్రజా సమస్యలు తెలుసుకునే దిశగా దష్టి పెట్టారని ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందే వివిధ వర్గాల వారు మేధావులు కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ మొగ్గు చూపుతున్నారని ఆయన తెలిపారు.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు చేపట్టిన మౌన సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ పై బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కుట్ర పూరిత విధానాలకు నిరసనగా ఏఐసీసీ వారి సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు సారథ్యంలో బుధవారం ఉదయం 10 గంటల నుండి విజయవాడ ధర్నా చౌకు నందు మౌన సత్యాగ్రహ దీక్ష కార్యక్రమమునకు కర్నూలు జిల్లా నుండి కాంగ్రెస్ శ్రేణులు హాజరై సంఘీభావం ప్రకటించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు కాంగ్రెస్ శ్రేణులను కోరారు. అనుబంధ సంస్థలు జిల్లా మండల కమిటీలను వారంలోగా పూర్తి చేయాలని కోరారు., ప్రజా సమస్యలపై పోరాడాలని తెలియజేస్తూ కేంద్రంలో మోడీ రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక కక్ష సాధింపు చర్యలతో అధికార దర్పంతో రాహుల్ గాంధీ కి రాజ్యసభ సభ్యత్వం రద్దు చేయించి అధికారిక నివాసాన్ని ఖాళీ చేయించారని మోడీ ఒక నియంతల వ్యవహరిస్తున్నాడని ఆయన తెలిపారు. దేశ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వచ్చే ఎన్నికలలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రెండు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించిన అమిత్ షా లాంటి వారికి కేంద్రంలో కీలక పదవులు కట్టబెట్టి కక్ష సాధింపులు చేయిస్తున్నారని, మీ పతనం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో ప్రారంభమైందని హెచ్చరించారు.

## యువగళం పాదయాత్రతో యువతలో నూతన ఉత్సాహం

- డోన్ నియోజకవర్గం ఇంచార్జ్
- ధర్మవరం సుబ్బారెడ్డి



ప్యాపిలి, జులై 11, మనం న్యూస్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర రెండు వెల కి.మీల మైలురాయిని పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ప్యాపిలి మండలం టిడిపి నాయకులు ఆధ్వర్యంలో మండలం లోని రాచర్ల గ్రామం నుండి కంబగిరిస్వామి దేవస్థానం వరకు 6 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి కంబగిరిస్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి , రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకష్ణ మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర హాజరయ్యారు. ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర కార్యక్రమం రెండు వెల కిలోమీటర్లు పూర్తి అవుతుందని, రోజు రోజుకు యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందన అధికారపార్టీలో ప్రకంపనలు సష్టిస్తోందని అన్నారు. దారి పొడవునా యువనేతకు జనం నీరాజనాలు పడుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తున్నారని. వైసిపి సైకో మూకలు ఒకవైపు, జగన్ రెడ్డి తొత్తులుగా మారిన పోలీసులు మరోవైపు అడుగడుగునా ఆటంకాలు సష్టించినా నారా లోకేష్ ఉక్కుసంకల్పం ముందు దిగదుడుపే అయ్యాయని అన్నారు. దారిపొడవునా వేలాది ప్రజలు లోకేష్ ని కలిసి తమ కష్టాలు చెప్పుకున్నారని అన్నారు. కావున జగన్ రెడ్డిని గద్దె దింపేంత వరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యక ర్తలు కష్టపడి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవా లని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధ ం శ్రీనివాసులు, సీనియర్ టిడిపి నాయకులు లక్ష్మినారాయణ యాదవ్,డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి, ప్యాపిలి మండలం టిడిపి నాయకులు గండికోట రామసుబ్బయ్య,భూశెట్టి చిన్న సుంకయ్య, గొల్ల రామ్మోహన్ యాదవ్ , ఎర్రగుంటపల్లె వేంకటేశ్వర రెడ్డి, నాగేంద్ర, సుదర్శన్, కోదండరామయ్య యాదవ్, దానం మధు పూజారి శివ కిషోర్ నియోజకవర్గ, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్రీ అంటూ ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ నవనంది పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



నందికొట్కూరు, జూలై 11, (మనం న్యూస్) : నందికొట్కూరు పట్టణంలోని నవనంది పాఠశాలలో పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా ఇస్తామంటూ విద్యార్థుల తల్లిదండ్రులను నమ్మబలికి తీరా పాఠశాలకు అడ్మిషన్ కొరకు వచ్చాక స్కూల్ ఫీజు తో పాటు బుక్స్ యూనిఫామ్ ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ నవనంది పాఠశాల యజ మాన్యంపై విద్యాశాఖ అధికారులు శాఖ పరిమళి చర్యలు తీసుకో వాలని ఐసా డివిజన్ కార్యదర్శి డివిజన్ కార్యదర్శి రంగస్వామి అన్నా రులి, స్థానిక ఐసా కార్యాలయంలో కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన లను తుంగలో తొక్కుతూ ఇష్ట రాజ్యంగా ఫీజులు వసూలు చేస్తు కనీసం మౌలిక వసతులు కల్పించాలేని పరిస్థితిలో శ్రీ నవనంది పాఠశాల యజమాన్యం ఉందని పాఠశాల ఆవరణంలోనే, పాఠ్యపుస్త కాలు, యూనిఫామ్ టై,షూ,లు అమ్ముతూ విద్యను వ్యాపార వస్తు వుగా మార్చిన సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు చూస్తూ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సమంజసం కాదన్నారు పరిమితికి మించి విద్యార్థులను పాఠశాలలకు తరలిస్తున్న బస్సులను ఆర్టీవో అధికారులు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు అలాగే తరగతి గదిలో పరిమితికి మించి విద్యార్థులను కూర్చోబెడుతున్నారని తెలిపారు తక్షణ మే విద్యాశాఖ మరియు ఆర్టీవో అధికారులు చర్యలు తీసుకోకపోతే ఐసా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమం లో, ఖాదర్ రవి తేజా లు పాల్గొన్నారు.

## ఏపీలో సామాజిక కుట్ర జరుగుతోంది

- వాలంటీర్లపై ఆరోపణ తగదు
- ఎంపీ సంజీవ్ కుమార్

కర్నూలు, జూలై 11, మనం బ్యూరో : ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో సామాజిక కుట్ర జరుగుతోందని కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. సేవా గుణంతో పని చేస్తున్న వాలంటీర్లపై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆరోపణ చేయడం తగదని అన్నారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో సామాజిక కుట్ర జరుగుతుంది ,ముఖ్యమంత్రి 2లక్షల కోట్ల రూపాయలు పేదలకు పంచిపెట్టారు. దీన్ని జీర్ణించుకోలేక పోతున్నారు, పైగా వారాహి పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో రాష్ట్రంలో వాలంటీర్లు, హ్యూమన్ ట్రాఫికింగ్ చేస్తున్నారు, మహిళలు డేటా బయటకు పంపిస్తున్నారు అని చెప్పడం దారుణం అన్నారు.కరోనా టైంలో బంధుమిత్రులు ఇళ్లకు రానప్పుడు కూడా వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి.. మందులు, పాలు, పెరుగు అందించారు .మంచం, దిగలేని వద్ధులకు 1వ తేదీన ఉదయాన్నే ఇంటికొచ్చి పెన్షన్లు ఇస్తున్నారన్నారు అని ప్రశంసించారు.పవన్ కళ్యాణ్ ఎక్కువ పుస్తకాలు చదివాను చేగువేరా నా స్ఫూర్తి అని అంటుంటాడు, మరి ఇలాంటి మాటలు మాట్లాడి రాజకీయాలలో తన స్థాయిని దిగజార్చుకుంటున్నారని ఎంపీ విమర్శించారు .మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకొని వాలంటీర్లు కు క్షమాపణ చెప్పాలని ఎంపీ సంజీవ్ కుమార్ డిమాండ్ చేశారు.

## గడపకు మన ప్రభుత్వం



బేతంచర్ల, జులై 11, మనం న్యూస్ : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పట్టణంలో దుర్గాపేట కాలనీలో నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి గడప గడపకు వెళ్లి ప్రభు త్వం నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి తెలియజేశారు,, ఈ కార్యక్రమంలో గూని నాగరాజు నజీర్ సలీం వెంకటేశ్వర్లు వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని జీనియస్ గ్లోబల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



గోనెగండ్ల, జూలై 11, (మనం న్యూస్) : ప్రభుత్వ నిబంధనలు పాటించని జీనియస్ గ్లోబల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గోనెగండ్ల మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు ముని స్వామి మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యను అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేట్ పాఠశాలల ఏర్పాటుకు అనుమతులతో మంజూరు చేస్తే దానిని ఆసరగా తీసుకొని విద్యార్థుల నుంచి అధిక ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు. నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారు, ఇవేగాక విద్యార్థులు తప్పనిసరిగా మా దగ్గర పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ కచ్చితంగా కొనుక్కోవాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేయడం జరిగిందని వాటి పేరుతో కూడా అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నాకూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని తక్షణం పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా క్లాసు రూమ్స్ పరిశీలించి అర్హత గల ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి, బోర్డు, నోటీసు బోర్డులను పెట్టించే విధంగా చర్యలు చేసుకోవాలని ఏఐఎస్ఎఫ్ తరపున కోరుచున్నాము లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరిక ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చిన్న, రవి, నాగేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన పోలీస్ సిబ్బందిని సన్మానించిన ఎస్సై శివ శంకర్ నాయక్



బేతంచర్ల, జులై 11, మనం న్యూస్ : పట్టణంలో పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన హెడ్ కానిస్టేబుల్ బాలాజీ సింగ్ చంద్రశేఖర్ కానిస్టేబుల్ నాగరాజు మహిళ కానిస్టేబుల్ షహీన్ ను ఎస్సై శివ శంకర్ నాయక్ ఏ ఎస్ ఐ లింగమయ్య పోలీస్ సిబ్బంది సన్మానించారు అలాగే గ్రామ సచివాలయాల్లో మహిళ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళుతున్న నలుగురు మహిళలకు ఎస్సై శివ శంకర్ నాయక్ బేతంచెర్ల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ లింగమయ్య పోలీస్ సిబ్బంది సన్మానించారు శివ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ అనేది సహజమేనని కానీ వారి ఉద్యోగ రీత్యా వారి సేవలను పోలీస్ సిబ్బందితోపాటు ప్రజల్లో వారి సేవల ద్వారా వారి విధులపై ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నాయక్ దస్తగిరి గురు బాబు సురేష్ శ్రీకాంత్ రాజు నాయక్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను అక్కడే పరిష్కారం జగనన్న సురక్ష పథకం

బేతంచర్ల, జులై 11, మనం న్యూస్ : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముద్దవరం కొములపల్లె గ్రామంలో నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుగ్గన నాగభూషణ్ రెడ్డి ఎంపీడీవో వెంగన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చారు అనంతరం బుగ్గన నాగభూషణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో వారికి అవసరమైన పత్రాలను అక్కడే ఇవ్వాలని మండల అధికారులతో సమావేశంలో వారికి అవసరమైన పత్రాలను ఎటువంటి రుసుం లేకుండా ఉచితంగా అందిస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియో చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ సభ్యులు మూర్తు జావలి వైసిపి సీనియర్ నాయకుడు బాబుల్ రెడ్డి సర్పంచ్ తిమ్మయ్య తిరుమలేష్ రెడ్డి గొరుమానకొండ సర్పంచ్ కోడి వెంకటేశ్వర్లు తిరుమలేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి

- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

మహానంది, జులై 11, మనం న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గొప్ప ఆలోచనతో రాష్ట్రం మొత్తం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువవుతుందని శ్రీశైలం నియోజకవర్గ పు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారం మహానంది మండల పరిధిలోని అబ్బీపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా అర్హత కలిగిన వారికి 11 రకాల ధ్రువపత్రాలను ప్రభుత్వ యంత్రాంగమే మీ దగ్గరికి చేరుస్తుం దని ఇలాంటి గొప్ప అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో పాలించిన ప్రభుత్వాలలో ఏదైనా దవపత్రం కావాలంటే మండల కార్యాలయాల చుట్టూ రోజులు తరబడి తిరిగే వారని జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సచివాలయ వ్యవస్థ, గ్రామ వాలంటీర్లను నియమించి ప్రజలకు ప్రభుత్వ పాలన దగ్గర చేశారని అన్నారు.అంతే కాకుండా అర్హులకు సంక్షేమ పథకాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తూ అవినీతి తావులేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఐదు వేలు జీతం కన్నా గౌరవం ముఖ్యమని పని చేస్తున్న వాలంటీర్ల మీద పవన్ దిగజారుడు వ్యాఖ్యలు చేయడాన్ని




తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.కరోనా లాక్‌డౌన్ సమయంలో ముందుండి ప్రజలకు అన్ని రకాలుగా సేవలు అందించిన ఘనత వాలంటీర్లదని ఎమ్మెల్యే తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శ్రీశైలం నియోజకవర్గంలో 104 రోజులు నిర్వ హిస్తే ఎక్కడా కూడా వాలంటీర్ల మీద ప్రజలు ఫిర్యాదులు ఇవ్వలేదని అందుకు ఎమ్మెల్యే గా గర్వపడుతూ వాలంటీర్లను అభినందిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.



ప్రజలు ధ్రువపత్రాల కోసం ఇబ్బందులు పడకుండా డబ్బులు, సమయాన్ని ఆదా చేసుకునేందుకే సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వైసీపీ నాయకులు శిల్పా భువనేశ్వర రెడ్డి,గ్రామ సర్పంచ్ శ్రీలక్ష్మి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు శరబారెడ్డి,ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలి

- కార్పొరేట్ షాపింగ్ మాల్ పై చర్యలు తీసుకోవాలి

కర్నూలు, జూలై 11, (మనం న్యూస్) : నిరుద్యోగ సమస్యతో నిరాశతో ఉన్న యువకులను కర్నూల్ నగరంలో ఉన్న షాపింగ్ మాల్, సూపర్ మార్కెట్లపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక కర్నూల్ పట్టణంలో గోకారి భవన్ నందు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కర్నూల్ నగరంలో ఉన్నటువంటి రిలయన్స్, విశాల్ మార్ట్, స్మార్ట్ బజార్, వాల్ మార్ట్,రిలయన్స్ ట్రెండ్స్, స్పెన్సర్, సోనోవిజన్, జ్యోతి మాల్, చంద్ర బ్రదర్, డ్రెస్ సర్కిల్ నందు పనిచేస్తున్నటువంటి నిరుద్యోగ యువతను యువకులను ఎనిమిది గంటల పని కాకుండా 10 నుండి 12 గంటల వరకు పనిచేసుకుంటూ శ్రమ దోపిడి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులతో అలమటిస్తున్నటువంటి యువత నిరాశను ఆసరాగా తీసుకొని పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా నిరుద్యోగుల రక్తాన్ని జలగ లాగా పీడిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి అధికారులు షాపింగ్ మాల్ పై చర్యలు తీసుకుని నిరుద్యోగ యువతకు శ్రమకు తగ్గట్లు వేతనం ఇవ్వాలని డిమాండ్




చేశారు లేని పక్షంలో ప్రత్యక్షంగా షాపింగ్ మాల్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాము, నాయకులు సాయి, లోకేష్, మొదలైన వారు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడు మౌన దీక్ష విజయవంతం చేయాలని డిసిసి పిలుపు

కర్నూలు, జులై 11, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు చేపడుతున్న మౌన దీక్ష విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు పిలుపునిచ్చారు మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపుతో కాంగ్రెస్ జాతి నాయకులు రాహుల్ గాంధీ పై వేధింపులకు గురి చేస్తుందని ఆరోపించారు దేశ ప్రజలు అంతా గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు జిల్లా కార్యదర్శి కే సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ జకీయ పార్టీలతో ప్రజలు విసిగిపోయారని, అంకితభావంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ వైపు జనం చూపు పడుతుందని తెలిపారు. డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అనుబంధ సంఘాలైన జిల్లా యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ, బీసీ, ఓ బి సి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్, సేవాదళ్, డాక్టర్ సెల్, కిసాన్ సెల్, లీగల్ సెల్, ఆర్టిఐ మొదలగు పార్టీ అనుబంధ సంఘాల నాయకుల తో సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ పార్టీలో వివిధ విభాగాల్లో ఉన్న అధ్యక్షులు అంకిత భావంతో విభాగాన్ని ప్రతిష్టపరిస్తే పార్టీ అభివద్ధిలోకి వస్తుందని ఆయన తెలిపారు. పదవులు తీసుకున్నవారు అలంకారప్రాయంగా ఉంటే ప్రయోజనం ఉండదని పార్టీ మరింత బలహీనపడుతున్నారు. రాహుల్ గాంధీ పార్టీని బలోపేతం




చేసేందుకు అన్ని వర్గాల వారితో మమేకమై వారి కష్టాలను తెలుసుకొని రానున్న రోజుల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశంలో కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు పాలన సాగించాయన్నారు. ప్రధాని మోదీ ఎన్ని కేసులు బనాయించిన అదరక బెదరక ప్రజా సమస్యలు తెలుసుకునే దిశగా దష్టి పెట్టారని ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందే వివిధ వర్గాల వారు మేధావులు కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ మొగ్గు చూపుతున్నారని ఆయన తెలిపారు.

## బయలు వీరభద్ర స్వామికి ప్రదోషకాల అభిషేకం



శ్రీశైలం, జూలై 11, (మనం న్యూస్) : శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో లోక కళ్యాణం కోసం దేవస్థానం వారు ప్రతి మంగళవారం శ్రీశైల క్షేత్రపాలకుడైన శ్రీ బయలు వీరభద్ర స్వామికి విశేష పూజలు జరిపించబడ్డాయి. ప్రతి మంగళవారం మరియు అమావాస్య రోజులలో బయలు వీరభద్ర స్వామివారికి ఈ విశేష అభిషేకం అర్చనలు నిర్వహించబడతాయి .బయలు వీరభద్ర స్వామి వారు శివ భక్త గానాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైల క్షేత్రపాలకుడిగా క్షేత్రానికి ప్రారంభంలో ఆరుబయట ఉంది. ఎటువంటి అచ్చదన ఆలయం లేకుండా బయలుగా దర్శనమిస్తాడు. కనుక ఆయనకు బయలు వీరభద్ర స్వామి అని పేరు వచ్చింది. ప్రసన్న వదనంతో కిరీట ముకుటంతో దశబుజుడై స్వామివారు 10 చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రింది వైపులో కుడి వైపున దక్షుడు ఎడమవైపున భద్రకాళి దర్శనం ఇస్తారు. స్వామివారిని దర్శిస్తే ఎంతటి క్లిష్టమైన సమస్యలైన తొలగిపోతాయని ,వ్యాధులు నశిస్తాయని ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమన సాంప్రదాయం లో క్షేత్రపాలక పూజకు చాలా విశేష స్థానం ఉంది. క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయ బాధలు లేకుండా సుఖ సంతోషాలతో ఉంటారు. మంగళవారం ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్ర పూజ అనేక ఫలితాలను ఇస్తుంది. ఈ స్వామి పూజలో సకల గ్రహ దోషాలు దుష్ట గ్రహ పీడలు తొలగిపోతాయి. అదే విధంగా సంతానం ఐశ్వర్యం మొదలైన అనేక శుభ ఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాది కాలంలో పంచామతాలతో, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, బస్మోదకం, గందోదకం, పుష్పోదకం, శుద్ధ జలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించబడ్డాయి.



## గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

కర్నూలు, జూలై 11, (మనం న్యూస్) : గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవీంద్రబాబు ను కలిసిన ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీ ఎస్ ఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, నగరంలో గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని మంగళవారం విజయవాడలో ని గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవీంద్రబాబు ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీ ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, అంబేద్కర్ యువజన సంగం నాయకుడు కష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో ఎంతో మంది గిరిజన బాలికలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారికి కాలేజ్ హాస్టల్లేకపోవడంతో ఉన్నత చదువులు చదవలేక గిరిజన బాలికలు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు కాబట్టి తక్షణమే ప్రభుత్వం గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తి




దేవనకొండ జులై 11 మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మైనారిటీల రైతులు కార్మికులు కర్షకుల బాధలు తెలుసుకోవడానికి నారా లోకేష్ గారు పాదయాత్ర చేపట్టడం జరిగిందని నాయకులు అభిప్రాయపడ్డారు. సైకో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్లో ఏ వర్గం సంతోషంగా లేరని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా లోకేష్ గారిని వైసీపీ నాయకులు పప్పు అని విమర్శించారని ఆయనే ఒక నిప్పు కనికై ఈ వైసీపీ ప్రభుత్వాన్ని దహించి వేస్తుందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉచ్చిరప్ప ,వీరేష్, మాలిక్, మల్లయ్య, మల్లికార్జున్ గౌడ్, డీలర్ బండ్లయ్య, సర్పంచులు భాస్కర్, చిన్న రామప్ప, హనుమంతు, వెంకట స్వామి గౌడ్, నాగేశ్వరరావు, నాగేష్, చిన్న రాముడు, తిమ్మప్ప, గిడ్డయ్య గౌడ్, రాజశేఖర్ గౌడ్,వై రవి, లతీఫ్, రాజగోపాల్ గౌడ్, తెలుగు యువత నాయకులు రాజా సాహెబ్,కాశీం, టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు పెద్దయ్య, బాలరంగుడు,ఐ టీడీపీ నాయ కులు రామాంజనేయులు,చాంద్ బాషా,తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి జరిగిందని నమ్మితేనే ఆశీర్వదించండి

- చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



పాకాల, జూలై 11, మనం న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రజలు అర్హత కలిగి ఏదేని సాంకేతిక, ఇతర కారణాలతో ప్రభుత్వ పథకం పొందలేని లబ్ధిదా రులకు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చడమే లక్ష్యమని చంద్రగిరి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. పాకాల మండలంలోని వల్లివేడు,చెన్నుగారిపల్లి పంచాయతీలలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా సాగిందన్నారు.సీఎం జగనన్న పిలుపు మేరకు అభివృద్ధి జరిగిందని నమ్మితేనే ఆశీర్వదిం చండని మోహిత్ రెడ్డి ప్రజలను కోరారు. మీ బిడ్డగా మీకు అందుబాటులో ఉంటా.. ఆదరించండి అంటూ విన్నవించారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రజల కోసం పనిచేశామని,అభివృద్ధి చేశామని స్పష్టం చేశారు. నియో జవర్గంలో ప్రతి పంచాయతీకి రూ.కోట్లు నిధులు వెచ్చించి అభివృద్ధి చేసినట్లు తెలిపారు.ప్రతి పంచాయతీని రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దినట్లు వెల్లడించారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు పర్యావరణం-పచ్చదనం పథకం కింద ప్రతి ఇంటికి రెండు కొబ్బరి మొక్కలు అందజే యనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారు లు,వైఎస్ ఆర్‌సీపీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# యాషెస్ నాలుగో టెస్టు..

## ఇంగ్లండ్ సీనియర్ పేసర్‌కు పిలుపు



యాషెస్ సిరీస్లో బోణీ కొట్టిన ఇంగ్లండ్ నాలుగో టెస్టుకు సిద్ధమవుతోంది. మూడో టెస్టు విజయం ఇచ్చిన ఉత్సాహంతో సిరీస్ను సమం చేయాలనుకుంటోంది. ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు 14మందితో కూడిన జట్టును ప్రకటించింది. పేలవ ప్రదర్శనతో మూడో టెస్టుకు దూరమైన సీనియర్ పేసర్ జేమ్స్ అండర్సన్, యంగ్స్టర్ జోష్ టంగ్ తిరిగి జట్టులోకి వచ్చారు.

ఫిట్నెస్ సరిగా లేని ఓలీ రాబిన్సన్, వరుసగా విఫలమవుతున్న జానీ బెయిర్స్టోను తప్పించలేదు. సిరీస్లో కీలకమైన నాలుగో టెస్టు ఓల్ ట్రాఫోర్డ్ స్టేడయంలో జూలై 19 నుంచి మొదలవ్వనుంది. ఐదు టెస్టుల సిరీస్లో రెండు విజయాలు సాధించిన ఆస్ట్రేలియా 2-1తో ఆధిక్యంలో ఉంది.

ఇంగ్లండ్ స్క్వాడ్ : బెన్ డకెట్, జాక్ క్రాలే, హ్యారీ బ్రూక్, జో రూట్, బెన్ స్టోక్స్(కెప్టెన్), జానీ బెయిర్ స్టో(వికెట్ కీపర్), డాన్ లారెన్స్, మోయిన్ అలీ, ఓలీ రాబిన్సన్, జేమ్స్ అండర్సన్, మార్క్ వుడ్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్.

### బ్రూక్ అద్భుత ఇన్నింగ్స్

యాషెస్ తొలి రెండు టెస్టుల్లో ఓటమి పాలైన ఇంగ్లండ్ మూడో టెస్టులో సంచలన విజయం సాధించింది. చావోరేవో తేల్చుకోవాల్సిన పోరులో విధ్వంసక ఆటగాడు హ్యారీ బ్రూక్(75) అద్భుత హాఫ్ సెంచరీతో మెరిశాడు. 251 పరుగుల లక్ష్య ఛేదనలో ఒకవైపు వికెట్లు పడుతున్నా బౌండరీలతో స్కోర్‌బోర్డును పరుగులు పెట్టించాడు. జో రూట్(21), బెన్ స్టోక్స్(13), జానీ బెయిర్ స్టో(5)తో కలిసి కీలక పరుగులు జోడించి జట్టును గెలుపు వాకిట నిలిపాడు. అతను ఔటయ్యాక ఆల్రౌండర్ క్రిస్ వోక్స్(32 నాటౌట్), మార్క్ వుడ్(16 నాటౌట్) లాంఛనం పూర్తి చేశారు. దాంతో, ఆతిథ్య జట్టు 3 వికెట్ల తేడాతో గెలుపొంది సిరీస్లో నిలిచింది.

# విండీస్‌తో తొలి టెస్టు..

## టీమిండియా కొత్త జెర్సీ నచ్చలేదంటున్న ఫ్యాన్స్




భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య టెస్టు సిరీస్కు రేపటితో తెర లేవనుంది. బార్బడోస్ వేదికగా తొలి టెస్టు మొదలవ్వనుంది. ఈ మ్యాచ్లో టీమిండియా కొత్త జెర్సీతో బరిలోకి దిగనుంది. అయితే.. కొత్తగా రూపొందించిన జెర్సీ డిజైన్ అస్సలు బాగా లేదంటూ అభిమానులు బీసీసీఐని తిట్టి పోస్తున్నారు. కలర్ కాంబినేషన్ చెత్తగా ఉందంటూ మరికొందరు కామెంట్లు పెడుతున్నారు. ఇంతకు జెర్సీ ఎలా ఉందంటే..? కొత్త జెర్సీ తెలుపు, నీలం, ఎరుపు .. ఈ మూడు రంగుల కలబోతగా ఉంది. జెర్సీ మీద డ్రీమ్ 11 అక్షరాలు, లోగో ఎరుపు రంగులో ఉండడం కొంచెం ఎబ్బెట్టుగా అనిపిస్తోంది. ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్లోనూ భారత క్రికెటర్లు కొత్త జెర్సీతో ఆడిన విషయం తెలిసిందే. అయితే.. తెలుపు, నీలం రంగుతో ఆ జెర్సీ చూడ్డానికి బాగుంది.

జైస్వాల్ ఏ స్థానంలో ఆడతాడు?

కరీబియన్ గడ్డపై సత్తా చాటేందుకు భారత ఆటగాళ్లు ఎదురు చూస్తున్నారు. ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్లో దారుణంగా విఫలమైన కెప్టెన్ రోహిత్ శర్మ భారీ స్కోర్ కన్నేశాడు. వైస్ కెప్టెన్ అజింక్యా రహానే, మాజీ సారథి విరాట్ కోహ్లీ డబ్ల్యూటీసీ ఫైనల్ ఫామ్ను కొనసాగించాలని అనుకుంటున్నారు.

అయితే.. మిడిలార్డర్లో నయా వాల్ ఛతేశ్వర్ పూజారా లేదు. దాంతో, అతడి పాత్రను ఎవరు పోషిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఐపీఎల్ 16వ సీజన్లో ఆకట్టుకున్న యశస్వీ జైస్వాల్‌ను ఏ స్థానంలో ఆడిస్తారో చూడాలి.

### వికెట్ కీపర్‌గా ఎవరు?

శ్రీకర్ భరత్, ఇషాన్ కిషన్లలో కీపర్గా ఎవరిని తీసుకుంటారు? అనేది రేపే తెలుస్తుంది. మరోవైపు విండీస్ జట్టులో జేసన్ హోల్డర్, కీమర్ రోచ్ తప్ప మిగతావాళ్లంతా కొత్తవాళ్లే. సొంత గడ్డపై విండీస్ చెలరేగుతుందా? లేదా భారత జట్టు తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తుందా? అనేది రేపటితో తెలియనుంది.




# వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో అదరగొట్టి..

## ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు తన్నుకుపోయాడు

శ్రీలంక మిస్టరీ స్పిన్నర్ వనిందు హసరంగ మరో ఘనత సాధించాడు. జూన్ నెలకు గానూ ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపికయ్యాడు. జింబాబ్వే కెప్టెన్ సియాన్ విలియమ్స్, ఆస్ట్రేలియా విధ్వంసక క్రికెటర్ ట్రావిస్ హెడ్‌ను వెనక్కి నెట్టి అతను ఈ అవార్డు దక్కించుకున్నాడు. దాంతో, ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకున్న రెండో లంక క్రికెటర్‌గా గుర్తింపు సాధించాడు. నిరుడు జూలైలో ప్రభాత్ జయసూర్య ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలుచుకున్నాడు. జింబాబ్వే వేదికగా జరిగిన వరల్ కప్ క్వాలిఫయర్స్‌లో సంచలన బౌలింగ్ చేసిన హసరంగకే ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఈ టోర్నమెంట్‌లో లంక స్పిన్నర్ 10 సగటుతో ఏకంగా 26 వికెట్లు పడగొట్టాడు. అంతేకాదు వరుసగా మూడు మ్యాచుల్లో ఐదు వికెట్లతో మరో రికార్డు నెలకొల్పాడు.

### యాషెస్ టెస్టుతో అవార్డు

మహిళల విభాగంలో ఆస్ట్రేలియా ఆల్రౌండర్ అష్ గార్డ్నర్ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపికైంది. ఇంగ్లండ్తో జరిగిన ఏకైక యాషెస్ టెస్టులో గార్డ్నర్ సంచలన బౌలింగ్‌తో ఆసీసును గెలిపించింది. ట్రెంట్ బ్రిడ్జ్‌లో ఆమె కేవలం 66 పరుగులే ఇచ్చి 8 వికెట్లు పడగొట్టింది. దాంతో, పర్యాటక ఆసీస్ 89 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. టెస్టు కెరీర్లో అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదు చేసిన ఈ ఆఫ్ స్పిన్నర్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంది.




# సినిమాలో హీరో ఉండరు

టాలీవుడ్ యాక్టర్ ఆనంద్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న చిత్రం బేబి . విరాజ్ అశ్విన్ మరో లీడ్ రోల్లో నటిస్తున్నాడు. హృదయ కాలేయం ఫేం సాయిరాజేశ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటిస్తోంది. జులై 14న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. ఇందులో భాగంగా వైష్ణవి చైతన్య మీడియాతో చిట్‌చాట్ చేసి సినిమా విశేషాలు పంచుకుంది. ప్రతీ యాక్టర్‌కు తన శక్తిసామర్థ్యాలను నిరూపించుకునే పాత్ర ఒకటి కావాలి. బేబిలో తనది అలాంటి పాత్రేనంటోంది వైష్ణవి చైతన్య. సాయిరాజేశ్ బేబి కథ చెబుతున్నప్పుడు తాను ట్రాన్స్‌లో ఉన్నానని చెప్పింది. విలేజ్ నుంచి టౌన్ బ్యాక్ డ్రాప్ వరకు సాగే ప్రయాణానికి తగ్గట్టు మారిపోయే విద్యార్థినిగా నటించా. తమది కలర్ ఆధారంగా వ్యక్తులను వేరు చేయాలనే ఆలోచన కాదని, ప్రేక్షకులు తన క్యారెక్టర్‌తో అనుబంధంగా ఫీలవుతారని చెప్పుకొచ్చింది. బేబి హృదయాలను కదిలించే భావోద్వేగపూరిత ప్రేమకథ. పరిస్థితులకు తగ్గట్టుగా పాత్రల స్వభావం ఎలా ఉంటుందనేది చూస్తారు. సినిమాలో హీరో ఉండడు.. ఎందుకంటే పరిస్థితులే ప్రధాన పాత్ర పోషిస్తాయి. అల వైకుంఠపురంలో, వలిమై సినిమాల్లో తన పాత్రలు చాలా చిన్నవని, సెట్స్‌లో చాలా విషయాలు నేర్చుకున్నానని చెప్పుకొచ్చింది. రాబోయే సినిమాల్లో పర్ఫార్మెన్స్‌కు ఆస్కారమున్న పాత్రల్లో నటించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తానంది వైష్ణవి చైతన్య. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య మధ్య చిన్న నాటి నుంచి ఉన్న ఇష్టం కాస్తా ప్రేమగా మారడం, ఆ తర్వాత వైష్ణవి కాలేజ్ స్టడీస్ కోసం టౌన్కు రావడం, కాలేజీలో విరాజ్ అశ్విన్ పరిచయం కావడం.. ఆ తర్వాత ముగ్గురు మధ్య ఎలాంటి ట్రయాంగిల్ లవ్ ట్రాక్ నడిచిందనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు ట్రైలర్‌తో చెప్పేశాడు డైరెక్టర్. చాలా కాలం తర్వాత సిల్వర్ స్క్రీ ఫ్రెష్ ఫీల్ అందించేలా సాగుతున్న బేబి ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. బేబి నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఓ రెండు మేఘాలియా, దేవరాజా పాటలు నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాయి. బేబి చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్కేఎన్ నిర్మిస్తున్నారు. ఆనంద్ దేవరకొండ దీంతోపాటు గమ్ గమ్ గణేశాలో కూడా నటిస్తున్నాడు.



వైష్ణవి చైతన్య

మనం సినిమా
manamcinema

## లైట్స్, కెమెరా.. రవి కే చంద్రన్‌తో సుజిత్..

టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ చిత్రాల్లో ఒకటి ఓజీ. యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సుజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఓజీలో గ్యాంగ్లీడర్ ఫేం ప్రియాంకా అరుళ్ మోహన్ హీరోయిన్గా నటిస్తోంది. తాజాగా ఓజీ కొత్త షెడ్యూల్కు సంబంధించిన అప్డేట్ వచ్చింది. ఓజీ నాలుగో షెడ్యూల్ కోసం సుజిత్ టీం రెడీ అయింది. హైదరాబాద్‌లో ఈ షెడ్యూల్ కొనసాగుతుండగా.. లీడ్ యాక్టర్లంతా తాజా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. లైట్స్, కెమెరా.. డ్రామా.. ఎక్జయిటింగ్ నెలల కోసం రెడీగా ఉండండి.. అని ట్వీట్ చేశారు మేకర్స్. ఓజీ డీవోపీ రవి కే చంద్రన్‌తో చర్చిస్తున్న స్టిల్‌ను డీవీవీ ఎంటర్‌టైన్ మెంట్స్ ట్వీట్ చేసింది. ఇప్పుడీ ఫొటో నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఓజీ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ విలన్గా నటిస్తున్నాడు. ఈ మూవీలో చెన్నై భామ శ్రియా రెడ్డి కీలక పాత్ర పోషిస్తోంది. డీవీవీ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# ఓజీ నయా షెడ్యూల్ వివరాలివే



సుజిత్ టీం ఇప్పటివరకు ఓజీ ముంబై, పూణే, హైదరాబాద్ లొకేషన్లలో మూడు షెడ్యూల్స్ పూర్తి చేసింది. పవన్ కల్యాణ్ దీంతోపాటు సముద్రఖని దర్శకత్వంలో బ్రో చిత్రంలో నటిస్తున్నాడు. ఈ మూవీ జులై 28న థియేటర్లలో సందడి చేయనుంది. పవన్ కల్యాణ్ మరోవైపు హరీష్ శంకర్ దర్శకత్వంలో నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ కూడా షూటింగ్ దశలో ఉంది. ఇప్పటికే విడుదల చేసిన ఈ మూవీ ఫస్ట్ గ్లింప్స్ వీడియో నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. దీంతోపాటు క్రిష్ డైరెక్ట్ చేస్తున్న హరిహరవీరమల్లులో నటిస్తున్నాడు పవన్ కల్యాణ్.

# భగవంత్ కేసరిపై లేటెస్ట్ అప్‌డేట్




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా మరో యంగ్ హీరోయిన్ శ్రీలీల ఓ ముఖ్య పాత్రలో దర్శకుడు అనీల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఫుల్ ఆన్ మాస్ డ్రామా భగవంత్ కేసరి. మరి టీజర్ తో క్రేజీ రెస్పాన్స్ సొంతం చేసుకున్న ఈ సినిమాపై మరిన్ని అంచనాలు ఇప్పుడు నెలకొన్నాయి. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమా షూట్ పై ఇప్పుడు లేటెస్ట్ అప్డేట్ తెలుస్తుంది.ఈ జూలై 12 నుంచి అయితే మేకర్స్ ఓ భారీ షెడ్యూల్ ని అల్యూమినియం ఫ్యాక్టరీలో అయితే స్టార్ట్ చేయను న్నారట. ఇక షెడ్యూల్ లో అయితే పలు యాక్షన్ సీక్వెన్స్ లనే షూట్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా షైన్ స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ ఏడాది దసరా కానుకగా రిలీజ్ చేయబోతున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.